Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 66 Issue No : 66 | శుక్రవారం Friday | జూన్ 12, 2026 12 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ఒమన్ తీరం వద్ద

## అమెరికా దాడి

» ముగ్గురు భారతీయ నావికులు మృతి

న్యూఢిల్లీ : గతవారం అమెరికా బలగాలు ఒమన్ తీరంలో ఉన్న నౌకపై దాడి చేశాయి. ఈ దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందారు. ఈ దాడిలో మొదట వారు గల్లంతైనట్లు భావించినప్పటికీ.. వీరు ముగ్గురు మృతి చెందారని షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్ గురువారం వెల్లడించారు.ఒమన్ తీరంలో వెళుతున్న 'సెట్టెబెల్లో' చమురు నౌకలో 28 మంది ఉన్నారు.

- మిగతా 2లో..

కోట్లాది కాక్రోచ్‌ల్లో జగన్‌కూడా

# ఒకరవుతారు

డీఎస్సీ-202లో అంతులేని అక్రమాలు

- దిగ్భ్రాంతికర రీతిలో తండ్రీ కొడుకుల స్కామ్
- లక్షల మంది నమ్మకాన్ని వమ్ము చేశారు
- గతంలో ఎప్పుడూ జరగని రీతిలో డీఎస్సీ స్కామ్
- స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీలో అంతా ఇష్టారాజ్యం
- పరీక్ష లేకుండానే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ
- పతకాలు సాధించకున్నా క్రీడా పోటీలో పాల్గొంటే చాలు!
- సర్టిఫికెట్స్ ఇచ్చిందీ వారే.ధృవీకరించింది వారే
- మా ప్రభుత్వంలో ఒకే విడతలో 1.30 లక్షల ఉద్యోగాలు
- అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే నోటిఫికేషన్
- 5 నెలల్లోనే ఉద్యోగాల భర్తీ. ఎక్కడా ఏ ఆరోపణ లేదు
- అంత పారదర్శకంగా, పక్కాగా అన్ని ఉద్యోగాల భర్తీ
- 'వెన్నుపోటుకు రెండేళ్లు' 12వ తేదీన నిరసనలు
- రాష్ట్రమంతా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమం
- అందులో డీఎస్సీ స్కామ్‌పైనా ప్రస్తావన
- ప్రభుత్వ అవినీతిపై ప్రజలకు వివరించే ప్రయత్నం
- నిరసన కార్యక్రమంలో ప్లకార్డులతో ప్రదర్శన
- పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులన్నీ పాల్గొనాలి
- వైయస్ జగన్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : తొలి సంతకం అంటూ నానా హడావిడి చేసి టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ-2025లో గతంలో ఎన్నడూ లేని, వినని విధంగా సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు అక్రమాలకు పాల్పడ్డారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. లక్షలాది అభ్యర్థులు, నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేసి, ఇష్టారాజ్యంగా నిర్వహించిన పరీక్ష, అభ్యర్థుల ఎంపికపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడు ఇంకా అనేక విషయాలు బయటకొస్తాయని ఆయన చెప్పారు.డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, అందుకోసం కొత్తగా జీఓలు తెచ్చారని వైయస్ జగన్ తెలిపారు.



⏭ వివరాలు లోపల పేజీలో



దేశ అభివృద్ధికి విద్య, వైద్యమే

## బలమైన పునాది

» నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
» కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనా వివరించిన సీఎం
» విద్యా విప్లవం, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి అవసరం
» ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడి
» దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులు యంగ్ ఇండియా స్కూల్స్ ను చూడాలనుకున్నా... సంతోషంగా చూపిస్తాం.

న్యూఢిల్లీ : దేశ అభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాదని నీతి ఆయోగ్ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను నీతి ఆయోగ్ లో ఆయన వివరించారు. విద్యా విప్లవం, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి అవసరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించాలన్నా, దేశంలోని ప్రతి విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని చెప్పారు. గురువారం రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధేనని గుర్తు చేశారు.

- మిగతా 2లో..



ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లలో

## గణనీయమైన పురోగతి

» పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సీవీ (ఖేజం) పొగాకు వేలం ప్రక్రియ గత పది రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కె ట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సాను కూల పరిణామాలని ఆయన పేర్కొన్నారు.

- మిగతా 2లో..

కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం

## అవుతోందా?

» క్లారిటీ ఇచ్చిన హస్తం పార్టీ
» టీఎంసీ విలీన ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్
» అవన్నీ వదంతులేనన్న కేసీ వేణుగోపాల్
» జాతీయ అంశాలపైనే చర్చించామని వెల్లడి
» మమత, రాహుల్‌తో మమత భేటీతో ఊహాగానాలు
» విలీనంపై ఇప్పటి వరకు స్పందించని టీఎంసీ

ఢిల్లీ : తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కాంగ్రెస్‌లో విలీనం కానుందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అలాంటి చర్చలు ఎక్కడా జరగలేదని స్పష్టం చేసింది. ఈ వార్తలన్నీ పూర్తిగా నిరాధారమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కొట్టిపారేశారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాతే రెండు పార్టీల విలీనంపై ఊహాగానాలు మొదలయ్యాయి.



అయితే ఆ సమావేశంలో జాతీయ రాజకీయ అంశాలపై మాత్రమే చర్చ జరిగిందని వేణుగోపాల్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలను మరింత సమర్థంగా ఎలా లేవనెత్తాలనే అంశంపైనే చర్చ జరిగిందన్నారు. విలీన ప్రతిపాదన గానీ, అలాంటి చర్చలు గానీ అస్సలు జరగలేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల టీఎంసీ తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.

2 పేజీలో..



పశ్చిమాసియా

## ఉద్రిక్తతలు..

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

» పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతలతో నష్టపోయిన మార్కెట్లు
» 150 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్, 53 పాయింట్ల నష్టంతో నిఫ్టీ
» డాలర్‌తో పోలిస్తే బలహీనపడిన భారత రూపాయి

బిజినెస్ : పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఇవాళ్టి ట్రేడింగ్‌లో భారత ఈక్విటీ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ఇరా న్‌పై అమెరికా తన సైనిక చర్యను తీవ్రతరం చేసిందనే వార్తలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీనపడింది. రోజంతా ఒడుదొడుకులకు లోనైన సూచీలు చివరికి నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్లు నష్టపోయి 73,832.55 వద్ద, నిఫ్టీ 53.35 పాయింట్లు తగ్గి 23,161.60 వద్ద ముగిశాయి

- మిగతా 2లో..

దమ్ముంటే 12 వైఫల్యాలపై

## జవాబివ్వండి..

బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్

» రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ
» కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
» ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
» లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
» విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు.



ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నిం చారు. తాము ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక అర్థం పర్థం లేని అంశాలను తెరపైకి తెచ్చి బీజేపీ తన సం స్కారాన్ని బయటపెట్టుకుం టోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన 12 వైఫల్యాలపై చర్చకు రావాలని, పుండు మీద కారం చల్లే చేష్టలు మానుకోవాలని హితవు పలికారు.

- మిగతా 2లో..

ఇంద్రకీలాద్రిపై 'డిజిటల్'

## పారదర్శకత

భక్తుల సౌకర్యార్థం' ఏర్పాట్లు



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : దేవదాయ శాఖ ఉత్తర్వులకు అనుగుణంగా ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసే భక్తులకు మరింత పారదర్శకమైన డిజిటల్ సేవలు, అత్యుత్తమ మర్యాదలతో కూడిన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా దేవస్థానం యంత్రాంగం పని చేస్తుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ పేర్కొన్నారు.

» రూ. 5000 కోట్ల భారీ మోసానికి పోలీసులు అడ్డుకట్ట
» 'ఇగ్నైట్' పేరుతో కొత్త స్కామ్‌కు తెరలేపిన క్యూనెట్ నిర్వాహకులు
» ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్‌తో ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
» సంస్థ ఏర్పడిన 18 రోజుల్లోనే చర్యలు తీసుకున్న హైదరాబాద్ సీసీఎస్

హైదరాబాద్ పోలీసుల

## భారీ ఆపరేషన్..



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు సుమారు రూ. 5,000 కోట్ల భారీ ఆర్థిక మోసాన్ని సకాలంలో గుర్తించి అడ్డుకున్నారు. 'ఇగ్నైట్' పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న మనీ సర్క్యులేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించి, నలుగురు కీలక నిందితులను అరెస్టు చేశారు. అమాయక ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేసేందుకు సిద్ధమైన ఈ ముఠా కుట్రను సీసీఎస్ పోలీసులు ముందే పసిగట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు.ఈ వ్యవహారంలో హైదరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ఇగ్నైట్ క్రాక్‌డౌన్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. సదరు సంస్థ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన కేవలం 18 రోజుల్లోనే పోలీసులు రంగంలోకి దిగి, పెను నష్టం జరగకుండా నివారించడం విశేషం.

- మిగతా 2లో..

ప్రజాభూమి



# దేశ అభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని సీఎం చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (రాజుజుజుూజ)లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3.55 కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన అంశంగా తేలిందని చెప్పారు. అందుకే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు.

**తెలంగాణలో విద్యా-నైపుణ్యాభివృద్ధి విప్లవం**

విద్యాశాఖను తన వద్దే ఉంచుకోవడానికి కారణం విద్యపై తనకు ఉన్న నమ్మకమేనని సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. గడచిన 75 ఏండ్లలో మనమంతా ఉచిత విద్య అందించేందుకు ప్రయత్నం చేశామని, కానీ నాణ్యమైన విద్యను అందించడం మనకు ఒక సవాలుగా మారిందన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం నిర్మించే యంగ్ ఇండియా స్కూల్స్ కులాల మధ్య గోడలు కూల్చివేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం, కలిసి జీవించడం ద్వారా కుల వివక్ష తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా... అధికారులైనా తమ రాష్ట్రంలోని యంగ్ ఇండియా స్కూల్స్ చూడాలంటే తాము సంతోషంగా చూపిస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు ఈ యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టులో టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. 'తెలంగాణ రైజింగ్' విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చెప్పారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారుతోందన్నారు. ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, ఐఎస్‌బీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉన్నాయని, హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు
తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజిన్లుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ఈ నగరాల అభివృద్ధి కోసం రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని కోరారు. ఒక్కో నగరానికి రూ.1 లక్ష కోటి చొప్పున మౌలిక వసతుల అభివృద్ధికి అందించాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ సీఎం పలు ప్రతిపాదనలు చేశారు. రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు, హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు వంటి అంశాల్లో సహకారం అందించాలని కోరారు. దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా భారత్ అవతరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.


## ఎఫ్‌సీవీ పొగాకు కొనుగోళ్లలో గణనీయమైన పురోగతి

పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, అలాగే పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జూన్ 11 నాటికి టొబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం 15.65 మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సీవీ పొగాకు మార్కెటింగ్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 16 వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8,000 బేళ్ల పొగాకు వస్తుండటంతో మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారుల పాల్గొనడం కూడా మెరుగుపడిందన్నారు. ఇటీవలి కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు (=వంవవీఅశీఅం) "నో బిడ్" (చీశీ దీఱఎ) స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30 నుంచి 37 శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం సుమారు 20 శాతానికి తగ్గిందని చెప్పారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తోందనే విషయాన్ని సూచిస్తోందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టొబాకో బోర్డు అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపార వర్గాలు, ఎగుమతిదారులు, కొనుగోలుదారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. ఈ సమావేశాల్లో కొనుగోలుదారులు, వ్యాపార వర్గాలు అన్ని గ్రేడ్ల పొగాకును సమతుల్యంగా వేలానికి తీసుకువస్తే దేశీయ, ఎగుమతి మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా కొనుగోళ్లు మరింత పెంచే అవకాశం ఉంటుందని వెల్లడించారని చెప్పారు. మరోవైపు రైతులు కూడా తిరస్కరణలు తగ్గించి కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగితే అన్ని గ్రేడ్ల పొగాకును మార్కెట్‌కు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని వివరించారు. సమావేశాల్లో అన్ని వర్గాల మధ్య సమతుల్య గ్రేడ్ల సరఫరా, కొనుగోలుదారుల భాగస్వామ్యాన్ని పెంచడం, వేలం కేంద్రాలకు నియంత్రిత స్థాయిలో పొగాకు రాకలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైందన్నారు. ఈ నేపథ్యంలో టొబాకో బోర్డు అన్ని కొనుగోలు సంస్థలతో సమన్వయం చేస్తూ వారానికి కొనుగోలు లక్ష్యాలను నిర్దేశించి, పంటను క్రమబద్ధంగా మార్కెటింగ్ చేయడంతో పాటు రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను వేగంగా విక్రయించే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. దాదాపు పది రోజుల క్రితం ఉన్న పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం కొనుగోలు సంస్థలు తమ భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచి మరింత చురుకుగా పొగాకు కొనుగోళ్లు చేపడుతున్నాయని మంత్రి తెలిపారు. దీనివల్ల మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడి కొనుగోళ్లకు ఊపు వచ్చిందన్నారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టొబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు, వ్యాపార వర్గాలు, కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతో పాటు టొబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటీ మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఒమన్ తీరం వద్ద అమెరికా దాడి

వీరిలో 24 మంది భారతీయులు, ఇద్దరు పాకిస్తానియులు, ఉక్రెయిన్, రష్యాకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. తమ ఆదేశాలను పాటించకుండా.. ఇరాన్ చమురును రవాణా చేయడం వల్లే తాము దాడి చేసినట్లు అమెరికా సైన్యం వెల్లడించింది.ఈ ఘటనలో ఈ నౌకలో ఉన్న 21 మంది భారతీయ నావికులు సురక్షితంగా బయటపడ్డారు. ముగ్గురు మృతి చెందారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ లుగా గుర్తించారని షిప్పింగ్ మంత్రి ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు."ఇది మన సముద్రయాన కుటుంబానికి తీరని లోటు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు మోదీ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. రక్షించిన సిబ్బందిని వెంటనే స్వదేశానికి రప్పించేలా, అలాగే మరణించిన వారి మృతదేహాలను వారి అంత్యక్రియల కోసం త్వరగా స్వస్థలాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని నేను అధికారులకు ఆదేశించాను' అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.కాగా, అమెరికా సైన్యం జరిపిన ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ చర్యపై భారత్‌లోని అమెరికా రాయబార కారాల్యయ ప్రతినిధితో చర్చలు జరిపినట్లు ఓ సీనియర్ అధికారి మీడియాకు వెల్లడించారు.

## దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి..



కేంద్ర ప్రభుత్వ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "రైళ్లు, రహదారులు అని గొప్పలు చెప్పడం కాదు, నిత్యావసరాల ధరలు 300 శాతం ఎందుకు పెరిగాయో చెప్పాలి. అతిపెద్ద స్టార్టప్ దేశమని చెప్పుకోవడం కాదు, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలి. డీబీటీల గురించి కాదు, దేశవ్యాప్తంగా 28 సార్లు జరిగిన పేపర్ లీకుల గురించి మాట్లాడాలి. మహిళా సాధికారిత అని సమర్థించుకోవడం కాదు, ఏటా జరుగుతున్న 5 లక్షల అఘాయిత్యాలపై జవాబివ్వాలి" అని ఆమె నిలదీశారు.అంతేకాకుండా, దేశ ఆర్థిక పరిస్థితిపైనా షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. "తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం ఇవ్వాలి. దేశీయ ఆర్థిక వృద్ధి మెరుగ్గా ఉంటే, డాలర్‌తో రూపాయి విలువ రెండింతలు ఎందుకు పతనమైంది? పీఎం కిసాన్ నిధులతో రైతులను ఆదుకుంటే, ఏటా 12 వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?" అని ఆమె ప్రశ్నించారు. విభజన రాజకీయాల గురించి బీజేపీ మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు' ఉందని షర్మిల ఎద్దేవా చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేది ఎవరో దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకుని, ఓట్లు, సీట్ల చోరీకి పాల్పడుతున్నంత కాలం బీజేపీకి ప్రజాభిమానం లభించదని, వారికి దక్కేవి దొంగ సర్టిఫికెట్లు మాత్రమేనని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ అంకితభావంతో ఉందని, ప్రజా ఉద్యమ గొంతుక తమదేనని షర్మిల స్పష్టం చేశారు.

## కోట్లాది కాక్రోచ్‌ల్లో జగన్‌కూడా ఒకరవుతారు



తమ పని పూర్తి చేసుకోగానే, మరో మూడు జీఓలు జారీ చేసి, ఆ రెండు కొత్త జీఓలు రద్దు చేశారని వెల్లడించారు. పరీక్ష లేకుండానే, పతకాలు సాధించకున్నా.. కేవలం క్రీడా పోటీలో పాల్గొంటే చాలు అంటూ కొత్త నియమావళిలో ఉద్యోగాలు భర్తీ చేశారన్న ఆయన, సర్టిఫికెట్స్ ఇచ్చింది వారే, ధృవీకరించింది వారే అని గుర్తు చేశారు.

ఒక్కో టీచర్ పోస్టు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారన్న ఆయన, దానికి సంబంధించి.. ఒక ఆడియో, వీడియో క్లిప్ ప్రదర్శించారు. అందుకే డీఎస్సీ--2025పై సీబీఐ దర్యాప్తు డిమాండ్ చేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ వెల్లడించారు.ప్రెస్‌మీట్‌లో వైయస్ జగన్ ఇంకా ఏమేం మాట్లాడారంటే.'చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకుని నిర్వహించిన డీఎస్సీ (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) పరీక్ష విధానం చూస్తే నిజంగా షాకింగ్. అంత అలార్మింగ్ లెవల్స్‌లోకి షాక్ అనేది పోతుంది. లక్షల మంది అభ్యర్థులు పెట్టుకున్న నమ్మకాన్ని చంద్రబాబుగారు వమ్ము చేస్తూ, స్కాములు చేస్తూ, ప్రతిభావంతుల జీవితాలను దారుణంగా దెబ్బ తీసిన పరిస్థితులు ఈరోజు రాష్ట్రంలో చూస్తున్నాం. ఇంత ఘోరంగా రిక్రూట్‌మెంట్ జరగడం అనేది బహుశా ఆంధ్ర చరిత్రలో ఎప్పుడైనా జరిగిందో లేదో నాకైతే తెలియదు. చంద్రబాబు, ఆయన సుపుత్రుడు లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉంటూ ఇద్దరూ కలిసి చాలా దారుణంగా వ్యవహరించిన పరిస్థితులు రాష్ట్రంలో చోటు చేసుకున్నాయి.నిజంగా చంద్రబాబునాయుడుగారిని ఒకసారి గమనిస్తే ఒక అబద్ధానికి, మోసానికి, ఓ వెన్నుపోటుకు, ఓ దగాకు, ఓస్కాముకు.. వీటికి చొక్కా, ప్యాంటు తగిలిస్తే కనిపించేది చంద్రబాబే. చంద్రబాబునాయుడు గారి రాజకీయ జీవితం చూసినా, ఈ రెండేళ్లలో ఆయన సూపర్ సిక్సులు, సూపర్ సెవెన్లు చూసినా, తానిచ్చిన మేనిఫెస్టో హామీలు ఇంకా లోతుగా చూసినా, ఇవాళ టీచర్ల రిక్రూట్‌మెంట్ చూసినా మనకు కనిపించేవి ఇవే. దగా, మోసం, అబద్ధాలు, స్కామ్.చంద్రబాబునాయుడుగారు రాగానే తొలి సంతకాలు అంటూ 5 సంతకాలు చేశారు. వాటికి నానా హంగామా, ఆర్భాటం కూడా చేశారు. అందులో మెగా డీఎస్సీ కూడా ఒకటి. మెగా అనేది ఏమిటో నాకైతే అర్థం కాదు. ఎందుకంటే అందులో 6,100 ఉద్యోగాలకు మా ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ ఇచ్చాం. ఆ నోటిఫికేషన్‌ను చంద్రబాబుగారు రద్దు చేసి, ఆ తర్వాత ఆలస్యం కూడా చేసి, అంతకు ముందు మేం ఇచ్చిన ఆ 6,100 పోస్టులు కూడా కలిపి మొత్తంగా ఒక 16 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్‌లో చివరకు లీకులు చూస్తున్నాం. అక్రమాలు చూస్తున్నాం. స్కాములు చూస్తున్నాం. అవకతవకలు చూస్తున్నాం. మరోవైపు తనంతట తానే సెల్ఫ్ సర్టిఫికెట్లు చాలా ఇచ్చుకుంటుంటాడు. రికార్డు అంటాడు. మెగా అంటాడు. రకరకాల పద్ధతులు, రకరకాల మాటలు మాట్లాడతాడు.అయ్యా చంద్రబాబుగారూ రికార్డు అంటే ఏమిటో నేను ఒకసారి చెబుతా తెలుసుకోండి. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్ర చరిత్రలో కానీ, దేశ చరిత్రలో కానీ కనీవినీ ఎరుగని రీతిలో ఒకే నోటిఫికేషన్‌తో ఒకే టైమ్‌లో 1.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర. అలా ఈ రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ ఎక్కడైనా జరిగిందా? ఒక్క వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే జరిగిందని గర్వంగా చెప్పగలుగుతాను. రికార్డు అంటే ఇదీ అని కూడా చెప్పగలుగుతాను.రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నాం. దగా పడిన మహిళలు, దగా పడిన రైతులు, దగా పడిన పిల్లలు ఇలా.. దగా పడిన ప్రతీ వర్గాన్ని కలుపుకుంటూ ప్రతి నియోజకవర్గం స్థాయిలో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చాం.అందులోనే డీఎస్సీ అంశాన్ని కూడా ప్రస్తావించబోతున్నాం. పరీక్ష నిర్వహణలో అక్రమాల వల్ల జరిగిన నష్టాన్ని ఎత్తిచూపుతూ డీఎస్సీ ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శిస్తాం.చంద్రబాబు మేనిఫెస్టోలో చేసిన సూపర్ సిక్స్‌లు, సూపర్ సెవెన్ మోసాలే కాకుండా, చంద్రబాబు--పవన్ కళ్యాణ్ ఫోటోలతో ఇచ్చిన బాండ్లతో పాటు డీఎస్సీలో జరిగిన మోసాలు, అన్యాయాలు, దగా, స్కామ్‌ను చూపిస్తూ, ప్రజలకు సంఘీభావంగా దగా పడిన రైతులు, మహిళలు, పిల్లలు, నిరుద్యోగులు అందరూ పాల్గొంటారు. ప్రతి నియోజకవర్గంలో నిరసన ర్యాలీలు గట్టిగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నాం.నేను చెప్పినవన్నీ ఎవర్నీ వ్యక్తిగతంగా విమర్శించాలనో, లేకపోతే ఎవరినో ఎత్తి చూపించాలనో కాదు. ప్రతి విషయంలోనూ ఆధారాలతో సహా, వాస్తవాలు, గణాంకాలతో సహా వివరించడం జరుగుతోంది. వాస్తవాలు అంత క్లియర్‌గా ఉన్నప్పుడు సమాధానాలు చెప్పాల్సిన చోట సమాధానం చెప్పకపోగా ఎదురుదాడి చేస్తూ తప్పు జరగనట్టుగా, అబద్ధాన్ని కప్పి పుచ్చుకునే కార్యక్రమం చేస్తే.. అది ఏరోజుకైనా దేవుడు కూడా హర్షించడు, ప్రజలూ హర్షించరు. కచ్చితంగా మొట్టికాయలు వేస్తారు. చంద్రబాబుకు అదే జరుగుతుంది.కాక్రోచ్ పార్టీనా, ఇంకోటా అనేది పక్కన పెడితే.. వీళ్లంతా యువత. వీళ్లకు న్యాయం చేయకపోతే గవర్నమెంట్ ఏం చేస్తున్నట్టు గవర్నమెంట్ ఇన్ని తప్పులు చేస్తున్నప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.జెన్ జీ ఇందులో భాగమే. వారి ఆశలను నువ్వు నిర్దాక్షిణ్యంగా నలిపేస్తే ఆటోమేటిక్‌గా, కోట్ల మంది కాక్రోచ్‌లు వస్తారు. అందులో తానూ ఒకడినవుతానని వైయస్ జగన్ వివరించారు.



## హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్..

గతంలో నిషేధానికి గురైన క్యూనెట్, విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ నెట్‌వర్క్‌ల నిర్వాహకులే 'ఇగ్నైట్' పేరిట ఈ సరికొత్త మోసానికి తెరలేపినట్లు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) దర్యాప్తులో వెల్లడైంది. గత మూడు దశాబ్దాలుగా ఈ ముఠా వరుసగా గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్, తాజాగా ఇగ్నైట్ రూపంలో వివిధ పేర్లతో ప్రజలను వంచిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు బాధితులు ఫిర్యాదు చేయగా, పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. భారీస్థాయిలో ప్రజలు ఆర్థికంగా నష్టపోకముందే ఇలాంటి మనీ సర్క్యులేషన్ రాకెట్లను గుర్తించి, వాటిని నిర్మూలించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీపీ సజ్జనార్ వివరించారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు..



.ఇరాన్‌కు తగినంత సమయం ఇచ్చినా చర్చలకు రాలేదని, ఇప్పుడు పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై తీవ్రంగా దాడి చేస్తామని ఆయన స్పష్టం చేయడంతో మార్కెట్లలో ఆందోళన పెరిగింది. దీనికి తోడు అమెరికా దాడుల తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించడం ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామంతో ప్రపంచ చమురు సరఫరాకు అంతరాయం కలగవచ్చని, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈరోజు ట్రేడింగ్‌లో బ్రాడర్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి మరింత ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.81 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.67 శాతం చొప్పున పతనమయ్యాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్, కెమికల్ సూచీలు అత్యధికంగా నష్టపోయాయి. మరోవైపు నిఫ్టీ మీడియా, ప్రైవేట్ బ్యాంక్, ఫార్మా సూచీలు మార్కెట్లకు మద్దతుగా నిలిచి నష్టాలను కొంతమేర తగ్గించాయి. మరోవైపు డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రెండు రోజుల లాభాల తర్వాత రూపాయి విలువ పడిపోయింది. ప్రస్తుతం ఇన్వెస్టర్లు పశ్చిమాసియా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. ఉద్రిక్తతలు మరింత పెరిగితే ముడిచమురు ధరలపై ప్రభావం పడి, ఈక్విటీ మార్కెట్లలో రిస్క్ సెంటిమెంట్ దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్‌లో తృణమూల్ విలీనం అవుతోందా?

పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో అసమ్మతి పెరిగిందన్న వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో టీఎంసీ విలీనం కావచ్చన్న ప్రచారం ఊపందుకుంది. ఇదే అంశంపై టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ కూడా స్పందించారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడం అవసరమని చెప్పారు. అయితే అది కూటమి రూపంలో ఉంటుందా, విలీనం రూపంలో ఉంటుందా అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. మరోవైపు విలీనంపై టీఎంసీ అధిష్ఠానం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

## ఇంద్రకీలాద్రిపై 'డిజిటల్' పారదర్శకత

గురువారం క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేపట్టిన సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది మరియు అందరూ ఏఈవో లతో కలిసి పలు కీలక విభాగాలను తనిఖీ చేసి, యుద్ధప్రాతిపదికన అమలు చేయవలసిన పలు ఉత్తర్వులను జారీ చేశారు.

**డిజిటల్ చెల్లింపుల్లో సంస్కరణలు - ఒకే ఒక్క అధికారిక క్యూఆర్ కోడ్**

దేవస్థానంలో ఆర్థిక పారదర్శకతను పెంచేందుకు ఆన్‌లైన్ పేమెంట్స్ (డిజిటల్ చెల్లింపులు) శాతాన్ని మరింత పెంచాలని ఈవో ఆదేశించారు.

**పాత క్యూఆర్ కోడ్‌ల తొలగింపు:** దేవస్థానం పరిధిలోని అన్ని ప్రదేశాలలో కేవలం శ్రీ దుర్గా మల్లేశ్వరా స్వామి వార్ల దేవస్థానము పేరుతో ఉన్న ఏకైక అధికారిక క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించబడాలి. ఉపయోగంలో లేని పాత క్యూఆర్ కోడ్స్, ఇతర కాలంచెల్లిన డిజిటల్ చెల్లింపు వివరాల బోర్డులను ఎక్కడా కనిపించకుండా తక్షణమే తొలగించాలి.

**జాయింట్ సర్టిఫికేట్ తప్పనిసరి:** అన్ని ప్రాంతాలను పూర్తిగా పరిశీలించి, కేవలం అధికారిక క్యూఆర్ కోడ్‌లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ధృవీకరిస్తూ ఇద్దరు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఇఇఎస్) సంయుక్తంగా ఒక సర్టిఫికెట్ ఆఫ్ సర్టిఫికేట్ ఆఫ్ కంప్లయన్స్ వ' (ధృవీకరణ పత్రం) సమర్పించాలని ఈవో స్పష్టమైన



గడువు విధించారు. భక్తుల సౌకర్యార్థం 'వాట్సాప్ సేవలు' అందుబాటులోకి ఉన్నాయని వెల్లడించారు.

**దేవస్థానం స్టాల్స్ మరియు సేవలపై మైక్ ప్రచారం:**

**భక్తులకు అవగాహన:** దేవస్థానానికి చెందిన వివిధ సేవా మరియు ప్రసాద స్టాల్స్ భక్తులకు నిరంతరం అందుబాటులో ఉండాలి. భక్తులకు ఏ స్టాల్స్ ఎక్కడ ఉన్నాయి, ఎలాంటి సేవలు లభిస్తాయి అనే సమాచారాన్ని నిరంతరం మైక్ ప్రచారం (ఆడియో అనౌన్స్మెంట్స్) ద్వారా తెలియజేస్తూ భక్తుల్లో అవగాహన పెంపొందించాలి.

**చలివేంద్రాల్లో పారిశుద్ధ్యం:** కొండపైన, కొండ దిగువున నడుస్తున్న మంచినీటి చలివేంద్రాలు, శీతల మజ్జిగ పంపిణీ కేంద్రాల వద్ద అత్యున్నత స్థాయిలో పరిశుభ్రత పాటించాలని, నిరంతరం పరిసరాలను క్లీన్ చేయాలని ఆదేశించారు.

**లడ్డూ కౌంటర్లలో మర్యాదపూర్వక సేవలు :** అమ్మవారి దివ్య ప్రసాదం కొనుగోలు చేసేందుకు వచ్చే భక్తులతో లడ్డూ కౌంటర్లలో విధుల్లో ఉండే సిబ్బంది అత్యంత భక్తి శ్రద్ధలతో, ఎంతో మర్యాదగా మెలగాలని ఈవో హెచ్చరిక జారీ చేశారు. భక్తుల పట్ల అమర్యాద గా ప్రవర్తించే సిబ్బందిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**దేవస్థాన బస్సుల్లో 'దుర్గా నామస్మరణ' - ఇన్-బస్ ఇన్ఫర్మేషన్:**

ఘాట్ రోడ్డులో నడిచే దేవస్థానం ఉచిత బస్సులను భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చేలా తీర్చిదిద్దాలని ఈవో ఆదేశించారు.

- బస్సులలో నిరంతరం శ్రీ దుర్గా నామస్మరణ మరియు ఆధ్యాత్మిక శ్లోకాల మైక్ అనౌన్సమెంట్స్ వచ్చేలా ఆడియో సిస్టమ్స్ ఏర్పాటు చేయాలి.
- దాంతో పాటు భక్తులకు కొండపై లభించే సౌకర్యాలు, దర్శన వేళలు మరియు ముఖ్యమైన సమాచారం బస్సు ప్రయాణంలోనే వారికి తెలిసే విధంగా సరికొత్త ఇన్ఫర్మేషన్ వ్యవస్థను సిద్ధం చేయాలని ఆదేశించారు.
- ఈ క్షేత్రస్థాయి సమీక్షా పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏఈవోలు మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

శుక్రవారం 12 , జూన్ 2026


## ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు ఎన్‌యూజే (ఐ) జాతీయ నేతల ఘన సత్కారం

**శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ చర్యలు అభినందనీయం బడే ప్రభాకర్**

**మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి**



కృష్ణా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) వి. విద్యాసాగర్ నాయుడును నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ జాతీయ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మచిలీపట్నంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ చాంబర్‌లో ఈ ఆత్మీయ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సంఘ లీగల్ అడ్వైజర్, అడ్వకేట్ కొండవీటి ఈశ్వరరావు పాల్గొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలను, నేర నియంత్రణలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను వారు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఎస్పీ విద్యాసాగర్ నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించి, ఎన్‌యూజే (ఐ) జాతీయ సంఘ జ్ఞాపికను అందజేశారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం ఎస్పీ విద్యాసాగర్ నాయుడుసమాజానికి వాస్తవాలను, నిజమైన సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. మీడియా పోలీసు శాఖల మధ్య మరింత సమన్వయం పెంపొందించుకోవాలని నిర్ణయం. జర్నలిస్టుల భద్రత: జర్నలిస్టుల రక్షణ, భద్రతకు సంబంధించిన పలు అంశాలపై చర్చ. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై పరస్పరం అభిప్రాయాల మార్పిడి. ఇరువర్గాలు పరస్పర సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, సమాజ హితానికి కృషి చేయాలని ఆకాంక్షించారు

## విశాఖ ఉక్కు బాధితులకు కేంద్రం భరోసా

**డిల్లీ ఎన్డీయే కూటమి సమావేశంలో పవన్ కళ్యాణ్‌కు వివరించిన కేంద్ర మంత్రి కుమారస్వామి**



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ఎన్డీయే పక్షాల కీలక సమావేశం వేదికగా విశాఖ ఉక్కు కర్మాగార రక్షణ, బాధితుల సంక్షేమంపై కీలక చర్చ జరిగింది. విశాఖ ఉక్కు కర్మాగార ప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం, పునరావాస చర్యలను కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేకంగా వివరించారు. బాధితుల కుటుంబాలకు కేంద్రం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టమైన భరోసా ఇచ్చారు. నష్టపరిహారం: ప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం తరపున అందుతున్న ఆర్థిక సహాయం, పరిహారం పంపిణీ వివరాలను మంత్రి పవన్ కళ్యాణ్‌కు తెలియజేశారు. పునరావాస చర్యలు: బాధితుల కుటుంబాలు కోలుకునేలా ప్రభుత్వం తీసుకుంటున్న పునరావాస చర్యల పురోగతిని వివరించారు. కుటుంబాలకు ప్రమాదానికి గురైన కార్మికుల కుటుంబాలకు ఉపాధి, విద్యా, వైద్య పరంగా కల్పిస్తున్న భరోసా కార్యక్రమాలను మంత్రి ప్రస్తావించారు. విశాఖ ఉక్కు కర్మాగార సమస్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిన చొరవకు కేంద్ర మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతాయని ఇరు నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 45వ డివిజన్ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

**మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి పెద్ద పెద్ద సమస్యలు తీసుకెళ్తాం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్**

**డివిజన్ ప్రజలకు సేవకుడిగా అందుబాటులో ఉంటా..**

**ఆపరేషన్ క్లీన్ స్వీప్లో భాగంగా సిడింబి అగ్రహారంలో ముమ్మరంగా పూడికతీత పనులు**

**మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి**




45వ డివిజన్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ఒక సేవకుడిలా నిరంతరం శ్రమిస్తానని డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా గురువారం సిడింబి అగ్రహారంలో ఆయన పర్యటించారు. శానిటేషన్ సిబ్బందితో కలిసి డ్రైనేజీలలో పూడికతీత పనులను పర్యవేక్షించారు. రోడ్డు మార్జిన్లలో పేరుకుపోయిన మట్టి, చెత్తను స్వయంగా తొలగింపజేశారు. నిరంతర పర్యవేక్షణ: జూన్ 20వ తేదీ వరకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ముమ్మరంగా సాగుతుంది. మంత్రి ఆదేశాల మేరకు: మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో ప్రతిరోజూ సచివాలయ, శానిటేషన్ సిబ్బందితో కలిసి చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నాం. ప్రజా సమస్యల గుర్తింపు డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల దుస్థితి, విద్యుత్ స్తంభాలు, కల్వర్టుల నిర్మాణం, మరియు మంచినీటి కొరత వంటి ప్రధాన సమస్యలను ప్రజలు ఫణి కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి. ఈ సందర్భంగా పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ... డివిజన్‌ను పచ్చదనం, పరిశుభ్రతతో ముందంజలో ఉంచడమే తమ ప్రాధాన్యత అన్నారు. ప్రజలు సూచించిన డ్రైనేజీ, మంచినీటి సమస్యలను త్వరలోనే మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లి, నిధులు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో డివిజన్ స్వచ్ఛ సైనికులు మురాల నాగేంద్ర రావు, గంజాల రవికుమార్, కొనకళ్ళ భానుప్రసాద్‌లతో పాటు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, ఇతర సచివాలయ, శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బందరు బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా మజ్జిగ పంపిణీ

**బాటసారుల దాహార్తిని తీరుస్తున్న జనసేన నేత జొన్నల ప్రసాద్ సేవలు అభినందనీయం ఆర్టీసీ కార్మిక సంఘాలు**

**మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి**



ఎండ తీవ్రత దృష్ట్యా బందరు బస్టాండ్ సెంటర్ వద్ద ప్రయాణికులు, బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం రెండో రోజుకు చేరింది. జనసేన పార్టీ నాయకులు, తాళ్లపాలెం నీటి సంఘం డైరెక్టర్ జొన్నల ప్రసాద్ సౌజన్యంతో, స్థానిక బెల్లం టీ స్టాల్ పక్కన ఉన్న విజయ పాల డైరీ వ్యాపార సముదాయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది ప్రయాణికులకు, వాహనదారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తీవ్రమైన ఎండల్లో ప్రయాణికుల దాహార్తిని తీరుస్తూ జొన్నల ప్రసాద్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు. చల్లని మినరల్ వాటర్ కూడా అందుబాటులో ఉంచుతాంసామాన్య ప్రజల, బాటసారుల ఇబ్బందులను గుర్తించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాం. మజ్జిగ పంపిణీతో పాటు బస్టాండ్ సెంటర్ లో ప్రజల కోసం నిరంతరం చల్లని మినరల్ వాటర్ ను కూడా అందుబాటులో ఉంచుతున్నాం. జొన్నల ప్రసాద్, జనసేన పార్టీ నాయకులుఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గద్దంరాజు, ఈవనమణి బాబు, విన్నకోట శ్రీకాంత్, తోట సాయి, సమ్మెట పృథ్వి, కట్టా ఫణి, బొడ్డుల పవన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అకాల వర్షాలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ కార్యాలయంలో 91549 70454 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**-- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు. వాతావరణ, విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థ, మున్సిపల్, పంచాయతీ శాఖలు డ్రైనేజీ వ్యవస్థల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడా నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని, పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మిర్చి రైతులను అప్రమత్తం చేయాలని కళ్లాల్లోని మిర్చిని జాగ్రత్తగా భద్రపరచుకునేలా చేయూత ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఆర్ అండ్ బీ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రజలు వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడకూడదని, చిన్నపిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా స్థానిక అధికారులను వెంటనే సంప్రదించాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో కూడా కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454 )అందుబాటులో ఉందని.. ఈ నెంబర్ కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పంటలకు జరిగిన నష్టంపై రైతులకు పరిహారం అందుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య....

**ప్రవేటుకు పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించాలన్నదే లక్ష్యం...**

**గత ఏడాది సాధించిన ఫలితాల స్ఫూర్తి తో అడుగులు వేస్తున్నాం...**

**ఉత్తమ ఫలితాల సాధనకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నాం...**

**పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తిల్లిదండ్రులు ముందుకు రావాలి...**

**తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యా ఎక్స్‌పోను నిర్వహిస్తున్నాం...**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**




ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉన్నత ఫలితాలను సాధించాలన్న లక్ష్యంగా గత ఏడాది సాధించిన ఫలితాల స్ఫూర్తితో అడుగులు వేస్తున్నామని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రణాళికలను రూపొందించుకుని అమలు చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఎక్స్పోను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఉన్నత ఫలితాలను సాధించాలన్న లక్ష్యంగా గత ఏడాది సాధించిన ఫలితాల స్ఫూర్తితో అడుగులు వేస్తున్నామని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రణాళికలను రూపొందించుకుని అమలు చేస్తున్నామని తెలిపారు. గత విద్యా




సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసీ మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఆధునిక బోధనా విధానాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలు, ఉత్తీర్ణత శాతం స్ఫూర్తిగా ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, సౌకర్యాలు, విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా విద్యా ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై పూర్తి అవగాహన పెంపొందించుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు విద్యబోధన సాధించిన ఫలితాలు విద్యతో పాటు విలువలు, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యత తదితర అంశాలను తల్లిదండ్రులకు తెలియజేసి వారి చైతన్యవంతులను చేసేందుకు ఎడ్యుకేషన్ ఎక్స్పోలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ విద్యను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు విద్యాశాఖ కట్టుబడి పనిచేస్తోందని, ఈ దిశగా ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. గత ఏడాది విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 31 మంది విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రితో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవ ఫలితంగా ఈ ఏడాది పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ముఖ్యంగా తల్లిదండ్రులకు అభినందిస్తున్నానన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్. రమేష్ బాబు, డిప్యూటీ డీఈవోలు డి. సాంబశివరావు, జి. గుర్నాథం, ఏ. శ్యాంసుందర్, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లాకు చెందిన మండల విద్యా శాఖ అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి మెంబర్లు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి సచివాలయంలో 30 రకాల యోగాంధ్ర--2026 పోటీలు నిర్వహిస్తున్నాం

**నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వార్డు సచివాలయంలో 30 రకాల యోగా మరియు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యోగాంధ్ర--2026లో భాగంగా 10 నుండి 18 సంవత్సరాల లోపు జూనియర్లకు, 19 నుండి 30 సంవత్సరాల లోపు యువతకు, 35 సంవత్సరాలు పైబడిన సీనియర్లకు మూడు విభాగాలుగా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విభాగంలో పురుషులు, మహిళలకు విడివిడిగా సోలో మరియు గ్రూప్ యోగా పోటీలతో పాటు యోగా అంశంపై పాటలు, స్కిట్లు, షార్ట్ ఫిల్మ్స్, చిత్రలేఖనం తదితర సృజనాత్మక పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సచివాలయ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని తదుపరి వార్డు స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని, అక్కడ విజేతలైన వారిని జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని కమిషనర్ తెలిపారు. యోగాంధ్ర--2026 పోటీలలో పాల్గొనదలచిన వారు తమ పరిధిలోని వార్డు సచివాలయాలను నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని యువత, మహిళలు మరియు సీనియర్ పౌరులు సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వార్థపరుల చేతుల్లో చిక్కుకున్న గుడివాడ బైపాస్ రోడ్డు

**కొత్త రోడ్డును ధ్వంసం చేస్తున్న ప్లాస్టిక్, భవన వ్యర్థాలు..**

**మార్జిన్లను కబ్జా చేసి వ్యాపారాలు.. అధికారుల నిర్లక్ష్యంపై 'భవిష్యత్ భద్రతా దళం' ఆగ్రహం.**

**గుడివాడ/ ప్రజాభూమి ప్రతినిధి**



గుడివాడ ప్రజలు ఎన్నో పోరాటాలు, ప్రజా ఉద్యమాల ద్వారా సాధించుకున్న కొత్త బైపాస్ రోడ్డు ప్రస్తుతం కొందరు స్వార్థపరుల బాధ్యతారాహిత్యం వల్ల అధ్వాన్నంగా మారుతోంది. ఇటీవలే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు, భవన నిర్మాణ శిథిలాలను ఇష్టారాజ్యంగా కుమ్మరిస్తున్నారు. స్థానిక వ్యాపారులు, మునిసిపల్ కార్మికులు, భవన నిర్మాణ దారులు అందరూ కలిసి రోడ్డు మార్జిన్లను పూర్తిగా మూసివేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డంపింగ్ యార్డుకు తరలించాల్సిన చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఈ బైపాస్ రోడ్డు పక్కనే వేయడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నది. దీనివల్ల వర్షపు నీరు రోడ్డు పక్కకు వెళ్లే దారి లేక, రోడ్డు పైనే నిలిచిపోతోంది. ఫలితంగా.. ఎంతో కాలం మన్నికగా ఉండాల్సిన కొత్త రోడ్డు అప్పుడే ధ్వంసమైపోయే స్థితికి చేరుకుంది. మరికొందరు వ్యాపారులు రోడ్డు మార్జిన్లను పూర్తిగా కబ్జా చేశారు. సిమెంట్ రేకులు, పాత సామాన్లు, పాత కార్లు, లారీలను రోడ్డు పక్కనే నిల్వ ఉంచడం వల్ల రద్దీగా ఉండే ఈ బైపాస్ రోడ్డుపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉంది. ఈ తీవ్రమైన సమస్యపై 'భవిష్యత్ భద్రతా దళం' ప్రతినిధి వై.వి.మురళీ కృష్ణ స్పందిస్తూ.. కంటిముందు ఇంత అన్యాయం జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ క్రింది అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## గుడివాడ సమగ్ర అభివృద్ధికి వెనిగండ్ల రాము మెగా ప్లాన్

**అమృత్ 2.0 పనులపై అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కీలక సమీక్ష**

**వారం రోజుల్లో 3 స్టోరేజ్ రిజర్వాయర్ల పనులకు శ్రీకారం**

**15 రోజుల్లో బేతవోలు చెరువు, నెల రోజుల్లో రాజేంద్రనగర్ ఖ+ణ పనులు ప్రారంభం**

**ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా**



గుడివాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి 'అమృత్ 2.0' పనులపై ఒక సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఒక్కొక్క పనిని ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి ప్రాజెక్ట్ (వారంలో): పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు 3 ఎలివేటెడ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్ల పనులను వారం రోజుల్లో ప్రారంభించనున్నారు. బేతవోలు చెరువు (15 రోజుల్లో): ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న బేతవోలు చెరువు అభివృద్ధి పనులను రాబోయే 15 రోజుల్లో మొదలుపెట్టబోతున్నారు. నెట్‌వర్క్ (నెల రోజుల్లో): రాజేంద్రనగర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నెట్‌వర్క్ పనులను నెల రోజుల్లో ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. "గుడివాడ పట్టణంలో దశాబ్దాల క్రితం నాటి పాత తాగునీటి పైప్‌లైన్‌ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. టన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో నూతన పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం." గుడివాడ ఎమ్మెల్యేవెనిగండ్ల రాముతెలిపారు. పట్టణ అభివృద్ధి పనుల్లో చురుగ్గా భాగస్వామ్యం అవుతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 4 విధానంలో భాగంగా గుడివాడ నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేందుకు మరింత మంది పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ ప్రవీణ్, డి.ఈ పాండురంగ, మున్సిపల్ డీఈ శరత్ చంద్రతో పాటు నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పంద్రాజు సాంబయ్య, చెకూరు జగన్మోహన్ రావు మరియు మెగా ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు 'కొత్త' జవసత్వాలు

**నూతన ఆర్ఎంఓగా డా. జి. భానుమూర్తి..**

**అసిస్టెంట్ ఆర్ఎంఓలుగా డా. నాగలక్ష్మి, డా. రాజన్**

**మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి**




ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలనను మరింత బలోపేతం చేయడం, పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆసుపత్రిలో కీలక నియామకాలు జరిగాయి. ఇటీవల ఆసుపత్రిలో చోటుచేసుకున్న పలు సంఘటనలు, వైద్య సేవల నిర్వహణపై వచ్చిన సూచనల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి సమూల అభివృద్ధికి, పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే ఆసుపత్రి పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎణూ) కమిటీని ఏర్పాటు చేశారు. దీనితో పాటు ఆసుపత్రికి నూతన రథసారధులను నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన ఆర్ఎంఓగా 'కంటి వెలుగు' డా. భానుమూర్తిప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ)గా ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. జి. భానుమూర్తి నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా అంధత్వ నివారణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన హయాంలో కంటి శస్త్రచికిత్సల నిర్వహణలో జిల్లా రాష్ట్ర స్థాయిలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రజారోగ్య రంగంలో, వైద్య పరిపాలనలో చూపిన ప్రతిభకు గాను ఉన్నతాధికారుల నుంచి పలు సేవా పురస్కారాలు అందుకున్నారు. తోడుగా అసిస్టెంట్ ఆర్ఎంఓలు..ఆసుపత్రి పరిపాలనలో మరింత సమన్వయం పెంచేందుకు ఇద్దరు అసిస్టెంట్ ఆర్ఎంఓలను నియమించారు. డా. నాగలక్ష్మి డా. రాజన్ (ఆర్థోపెడిక్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్)వీరి నియామకంతో ఆసుపత్రిలో వైద్య సేవల పర్యవేక్షణ, రోగుల సమస్యల త్వరితగతిన పరిష్కారం, సిబ్బంది మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నూతన అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రజలకు మరింత చేరువవుతుందని, వైద్య రంగంలో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతుందని సర్వత్రా ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఏలూరులో ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రజా సేవే లక్ష్యంగా ప్రతి గురువారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే వైద్య సిబ్బంది రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.సామాజిక సేవలో భాగంగా ఏలూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారులు గ్రంథి అమరేంద్ర, అంబికా అనసూయ దంపతులు రూ.50 వేల విలువైన మందులను ఎమ్మెల్యేకు అందజేశారు. వారి సేవాభావాన్ని ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తన స్ఫూర్తితో అనేక మంది దాతలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సంతోషకరమని అన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ప్రజా సేవా కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, క్లస్టర్లు,విజన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.


## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పడవ నిర్వాహకులపై చర్యలు తీసుకోమని ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

కూనవరం, రుద్రంకోట గోదావరి నదిపై పడవ నడిపే కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తు,అర్హత లేని బోట్లను తిప్పుతూ ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వేలేరుపాడు ఎమ్మార్వో, ఎంపీడీవోలకు కొక్కెరపాటి రవీంద్ర అనే వ్యక్తి ఫిర్యాదు చేయడం జరిగింది. పడవ నిర్వాహకులు నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఏ లైసెన్సులు లేని పడవలను ఉపయోగిస్తూ కనీస అర్హతలు లేని వ్యక్తులచే ప్రజలను దాటవేయటం జరుగుతుందన్నారు. దీనితో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని, కావున అధికారులు తక్షణం పరిశీలించి నిబంధనలకు లోబడి పడవ నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే తాను ఇదే విషయం నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని రవీంద్ర ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వేసవి స్విమ్మింగ్ కోచింగ్ ముగింపు సందర్భంగా పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

వేసవి సెలవుల సందర్భంగా నిర్వహించిన స్విమ్మింగ్ కోచింగ్ కార్యక్రమం ముగింపు సందర్భంగా రావులపాలెంలోని కోనసీమ స్విమ్మింగ్ హబ్‌లో బుధవారం స్విమ్మింగ్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. అండర్ జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో సుమారు 100 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్రేయపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాము హాజరై విద్యార్థులను అభినందించారు. క్రీడలతో పాటు ఈతలో ప్రావీణ్యం సాధించడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



కొత్తపేట నియోజకవర్గంలోని పలు ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షల నిధులు మంజూరైనట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఎమ్మెల్యే కృషితో కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలోని శ్రీ రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు, ఆత్రేయపురం మండలం బండారు కాలనీలోని శ్రీ వినాయక దుర్గాదేవి సమేత లక్ష్మీదేవి ఆలయ నిర్మాణానికి రూ.20 లక్షలు, ఆత్రేయపురం రజక కాలనీలోని శ్రీ సత్తెమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు వెల్లడించా రు. ఈ నిధులతో ఆయా ఆలయాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న టీటీడీ శ్రీవాణి ట్రస్ట్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావును స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు.

## యోగా ఆసనాలు ఒక జీవన శైలి, ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్చుకోవాలి

- శ్రీ వెంకటేశ్వరస్వామి మహా పుణ్యక్షేత్రంలో యోగాంధ్ర అభ్యాసన కార్యక్రమం.
- జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ద్వారకాతిరుమల -టూరిజం ఈవెంటులో భాగంగా అనివీటి క్రొత్త కళ్యాణ మండపంలో గురువారం 12వ అంతర్జాతీయ యోగాంధ్ర-2026 దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర అభ్యాసన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పాల్గొని, 10 మంది మాస్టర్స్ ట్రైనర్లు, 650 మంది యోగా అభ్యాసకులతో యోగా ఆసనాలను వేశారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి, వేదపండితులు ప్రార్థన గీతాలును ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో యోగాంధ్ర అభ్యాసన కార్యక్రమం భక్తిభావంతో ప్రశాంతగా, విజయవంతంగా జరిగిందన్నారు. పర్యాటక ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుపుకునుట వలన అంతర్జాతీయ గుర్తింపు, మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఏలూరు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భారతీయ సంస్కృతి భాగమైన యోగాసంపదను భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. యోగా ఆసనాలు ఒక జీవన శైలి, ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్చుకుంటే మంచి ఆరోగ్యఫలితాలు వస్తాయని అన్నారు. యోగాఆసనాలు ఒక్కరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని, ప్రతిరోజు ఉదయం అరగంట సమయం కేటాయించి ఆసనాలు వెయ్యడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. అన్ని వర్గాలు ప్రజలు యోగాను చేసుకుంటే ఒత్తిడిని నియంత్రించ వచ్చునని, చేస్తున్న వృత్తిలో మంచి ఫలితాలు సాధించి సంతృప్తిని పొందవచ్చని అన్నారు. జిల్లాలోని రెండు పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా నేడు ద్వారకా తిరుమలలో నిర్వహించు కున్నామని, 19వ తేదీన పోలవరం మండలం పట్టిసీమలో ప్రజలతో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో సమాజంలో అన్ని వర్గాలు ప్రజలు భాగస్వాములు అయ్యి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హాజరు కావాలని అన్నారు. ఈనెల 21వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఏలూరు నగరంలో వెయ్యి మందికి పైగా ప్రజలకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేసారు. నిజజీవితంలో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు, కొన్ని జబ్బులను నయం చేసే యోగా ప్రక్రియను ఒక మంచి అలవాటుగా చేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సిఇవో పి.జగదాంబ, ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, టూరిజం జిల్లా మేనేజరు యస్.పట్టాభి రామన్న, డిపివో జి.మల్లిఖార్జున రావు, జిల్లా ఆయుష్ అధికారి బి.భాస్కర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా ఎంపాయిమెంటు అధికారి పి.వి.రమేష్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సయ్యద్ అబ్దుల్ అజీజ్, జిల్లా స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు అధికారి జి.వెంకటనాయుడు,వివిధ శాఖలు జిల్లా, మండలఅధికారులు, ఉద్యోగులు, ద్వారకాతిరుమల దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, వేద పాఠశాల, స్థానిక పాఠశాలల విద్యార్థులు, భక్తులు, యాత్రికులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం ఐక్యంగా పనిచేద్దాం



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

ఖచ్చితత్వంతో ఓటరు జాబితా తయారీకి కృషి చేయాలని నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు కోరారు.బుధవారం రాత్రి ఏలూరు జిల్లా, చాట్రాయి మండలం,ఆరుగోలనుపేట గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహనా కార్యక్రమం , చాట్రాయి మండలం టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో బీ ఎల్ ఓ తో పాటు టీడీపీ బీ ఎల్ ఏ లు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు.నూజివీడు నియోజక వర్గం లో మంత్రి కొలుసు పార్థ సారథి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లి పార్టీ ని బలోపేతం చేసుకోవడంలో టీడీపీ కుటుంబ సభ్యులు అందరూ ఐక్యంగా కృషి చేద్దామని మోరంపూడి అన్నారు. మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ,పంచాయతీ ఎన్నికల్లోనూ టీడీపీ ఘన విజయం సాధించేలాగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మరిడి వెంకటేశ్వర రావు, బొట్టు రామ చంద్ర రావు, అత్తులూరి శ్రీనివాస రావు,మాదాసు చంద్రకళ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బొట్టు లక్ష్మణ రావు, నోబుల్ రెడ్డి, యర్రా రాజబాబు, ఉయ్యాల దిలీప్ కుమార్, పానుగళ్ళ కోటేశ్వర రావు, మండలం లోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ డెడికేటెడ్ కమీషనర్ చైర్మన్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన రాష్ట్ర బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఘనంగా స్వాగతం పలికారు. ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలుకు గురువారం విచ్చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా కు కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. కమిషన్ కార్యదర్శి చంద్రశేఖర రాజు, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు అక్షర స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్షర స్కూల్స్ సహకారంతో జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం గురువారం ఏలూరులో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టుల సేవలు అమూల్యమని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంవత్సరం ప్రారంభంలో స్కూల్ బ్యాగులు అందించడం ద్వారా అక్షర స్కూల్స్ సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అక్షర స్కూల్స్ చైర్మన్ సురేంద్ర, డైరెక్టర్ అర్చన చౌదరిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ల సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పెద్దబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పార్థసారథి, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అక్షర స్కూల్స్ అందించిన స్కూల్ బ్యాగులను అందుకున్న జర్నలిస్టుల పిల్లలు ఆనందం వ్యక్తం చేయగా, నిర్వాహకులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలూరులో బీసీ డెడికేషన్ కమిషన్‌కు విశ్వబ్రాహ్మణ నేత శివశ్రీ వినతిపత్రం సమర్పణ

### స్థానిక సంస్థలలో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వబ్రాహ్మణ సమాజ సమస్యలు, సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం తరపున సంఘ కన్వీనర్ అప్పలభక్తుల శివకేశవ రావు (శివశ్రీ) నేడు శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా, డెడికేటెడ్ బీసీ కమిషన్ కి ఏలూరులో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సమాజం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, విద్యా, ఉపాధి మరియు రాజకీయ పరమైన సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులు ఆధునికీకరణ, గ్లోబలైజేషన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.వినతిపత్రంలో ప్రధానంగా:విశ్వబ్రాహ్మణులను జనాభా లెక్కలు మరియు సర్వేలలో “విశ్వబ్రాహ్మణ -- బిసి-బి 21”గా నమోదు చేయాలని,బీసీ వర్గీకరణ ప్రకారం (ఏ బి సి డి) రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థలు, శాసనసభ, పార్లమెంటులో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, జనాభా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ సంస్థలలో విశ్వబ్రాహ్మణ ప్రతినిధులను కో-ఆప్టెడ్ సభ్యులుగా నియమించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ మరియు పారిశ్రామిక పథకాలలో అర్హత నిబంధనలను సడలించి ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర సహాయం అందించాలని,విశ్వకర్మ సంప్రదాయ వృత్తుల ఆధునికీకరణ, నైపుణ్యాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత సమీపంలో కనీసం ఐదు ఎకరాల స్థలంలో “విశ్వకర్మ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్” స్థాపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ కన్వీనర్ లక్కోజు రాజగోపాలాచారి గోపి, తుపాకుల సోమాచార్యులు (అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం), కొత్తల శివకుమార్, కన్నబాబు (పెదపాడు సంఘ కన్వీనర్) తదితరులు పాల్గొన్నారు.విశ్వబ్రాహ్మణ సమాజానికి న్యాయం జరిగేలా బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



### నిర్వాసితులను గ్రామాల నుంచి

## ఖాళీ చేయించాలని చూస్తే సహించేది లేదు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



పోలవరం నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, భూ నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా మాయమాటలతో మభ్యపెట్టి నిర్వాసితులను గ్రామాల నుంచి కాళీ చేయించాలని చూస్తే సహించేదే లేదని, అవసరమైతే అధికారులను గ్రామాల్లో నిర్వాసితులంతా కలిసి బంధిస్తారని మండల ఎంపీపీ కారం లక్ష్మి హెచ్చరించారు. గురువారం మండలంలోని తుష్టివారిగూడెం గ్రామంలో నిర్వాసితులను ఆ గ్రామం నుంచి ఖాళీ చేయించి వారి నిర్వాసిత కాలనీకి పంపించడం కోసం ప్రయత్నంలో భాగంగా గ్రామసభ నిర్వహించారని, నిర్వాసితులంతా ముక్తకంఠంతో మాకు ఇవ్వాల్సిన భూ నష్టపరిహారం భూమికి భూమి ఇవ్వాలని ఇచ్చినటువంటి భూమిలో జామాయిల్ మోట్లు తీయించాలని, దానితోపాటుగా పునరావాస కాలనీలో అన్ని సదుపాయాలు కల్పిస్తేనే మేము తరలి వెళ్తాం తప్ప ఇవన్నీ చేయకుండా మమ్మల్ని వెళ్ళమంటే వెళ్లేది లేదని చెప్పి గ్రామసభను బైకాట్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆదివాసీ నిర్వాసితులు సాగు చేస్తున్న ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములకు భూమికి భూమి గానీ నష్టపరిహారం గాని ప్రభుత్వం చెల్లించలేదని, ఇంకా కొంతమందికి భూమికి భూమి ఇవ్వాల్సి ఉందని, ప్రభుత్వం వారు కొనుగోలు చేసిన భూమిని కొనుగోలు చేసిన రైతుల నుంచి అధికారులు స్వాధీనం చేసి నిర్వాసిత రైతులకు ఇవ్వలేదని, ఇవేమీ పరిష్కారం చేయకుండా మీరు ఖాళీ చేసి పునరావాస కాలనీ కి వెళ్తే పరిష్కారం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు. సుమారు 17 సంవత్సరాలుగా చేయలేనిది నిర్వాసితులు అక్కడికి వెళ్లిన తర్వాత చేస్తామని చెప్పటం అంటే నిర్వాసితులను మోసం చేయడం తప్ప మరొకటి కాదని, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్వాసితులుగా మారిన వారికి అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని, అవసరమైతే ఆయా గ్రామాల్లో అధికారులను నిర్వాసితులంతా కలిసి బంధిస్తారని ఆమె హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, నాయకులు సుధీర్ గ్రామస్తులు ఆసు పాండు, మాజీ సర్పంచ్ కారం శివరాజ్, కారం పాపయ్య, కారం సుబ్బయ్య, తుష్టి పాపారావు, కారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త ఉయిక రామారావు మృతి పార్టీకి తీరనిలోటు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలోని రామవరం పంచాయతీ రామవరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఉయిక రామారావు మృతి తీరని లోటని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. బుధవారం ఉయిక రామారావు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి మరణించడం జరిగింది, గురువారం కోతులు గుట్ట హాస్పిటల్ లో మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, ఐ టి డి పి కన్వీనర్ అకోజు భాగ్యలక్ష్మి, యూనిట్ ఇంచార్జ్ బీరకా సూర్య ప్రకాష్ రావు, మండల కమిటీ సభ్యులు గొర్రె కృష్ణ, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె రాముడు, వీర్రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావుండకూడ భూ రికార్డుల పోర్టింగ్ ప్రక్రియ..

**-జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ కలెక్టరేట్‌లో గురువారం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జిల్లాలోని పి. జగన్నాధపురం, కృష్ణాపురం గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. ప్రతిపాదు మండలంలోని పి. జగన్నాధపురం గ్రామం, తొండంగి మండలంలోని కృష్ణాపురం గ్రామంలో జరుగుతున్న పోర్టింగ్ ప్రక్రియకు సంబంధించిన భూ రికార్డులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు సంబంధించిన 22–ఏ జాబితాలు, ఫ్రీహోల్డ్ భూములు, ఇతర భూ సమాచార వివరాలను ఆర్‌ఎస్‌డీటీలు, వీఆర్వోలు, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సమక్షంలో ఆయన నిశితంగా పరిశీలించి, నమోదైన వివరాల ఖచ్చితత్వాన్ని ధృవీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. భూ రికార్డుల పోర్టింగ్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాయింట్ ఎల్‌పీఎంలు 2 శాతానికి మించకుండా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. పోర్టింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, భూ రికార్డుల నవీకరణ (అప్‌డేషన్) ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జేసీ అపూర్వ భరత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ప్రత్తిపాడు, తొండంగి మండలాల ఆర్ఎస్ డీటీలు, గ్రామ వీఆర్వో, సర్వే అధికారులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా

# మాలలంతా శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా గురువారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మాలమహానాడు నాయకులతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులపై మోడీ, చంద్రబాబు భాగస్వామ్యంతో దేశ వ్యాప్త రాజకీయ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మాల సామాజిక వర్గం తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా ఉనికిని కోల్పోయి, ఉందా లేదా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఈ ఉద్యమం కేవలం తెలుగు రాష్ట్రాలకే సంబంధించింది కాదని, దేశం మొత్తానికి సంబంధించిన ఉద్యమమని స్పష్టం చేశారు. మాలలకు బలమైన ప్రాంతమైన కోనసీమ ప్రాంతంలోనే మాల మహానాడు ఉద్యమం నీరు గారి పోవడం అత్యంత బాధాకరమన్నారు. చంద్రబాబు మాల జాతికి శత్రువే అని, దళితుల మేనమామగా పిలవబడే జగన్మో మోహన్ రెడ్డి ఈనాటికీ ఎస్సీ వర్గీకరణపై కనీసం స్టాండ్ చెప్పకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. రిజర్వేషన్ పేరుతో దళితులకు పడేసే ఎంగిలి మెతుకులలోనేనా సామాజిక న్యాయం, భూములు, ఈ దేశ సంపద, మంత్రి పదవులు, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల పదవుల్లో అక్కరలేదా అని ప్రశ్నించారు. ఇకనైనా మేలుకొని జాతి ఉనికి కోసం పోరాడాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందనో, ఏపీ తెలంగాణాల్లో చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో చట్టాలు చేశారనో కామ్‌గా ఉంటే ప్రమాదమని, ఎస్సీ వర్గీకరణ వద్దని పార్లమెంటులో చట్టం చేసేంత వరకు ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుత పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కల అరుణ్ కుమార్

- ప్రత్తిపాడు సంతోషిమాత గుడి వద్ద ఘోర ప్రమాదం
- పొలం పనులు ముగించుకుని వస్తుండగా విషాదం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై లక్ష్మీకాంతం

# ట్యాంకర్ ఢీకొని మహిళ అక్కడికక్కడే దుర్మరణం!

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

మండల కేంద్రంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పాల ట్యాంకర్ వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పొలం పనులు ముగించుకుని వస్తుండగా...కాకినాడ జిల్లా కరప మండలం నడకుదురు గ్రామానికి చెందిన బొడ్డు పద్మావతి (51) తన భర్తతో కలిసి ప్రత్తిపాడు మండలం చిన్నఏలూరు గ్రామంలో ఉన్న తమ పొలం పనులను చూసుకోవడానికి వచ్చారు. పనులు ముగించుకున్న అనంతరం దంపతులిద్దరూ మోటార్‌సైకిల్‌పై తిరిగి



ప్రత్తిపాడు వైపు వస్తున్నారు.వెనుక నుంచి ఢీకొట్టిన కాలయముడు..ఈ క్రమంలో ప్రత్తిపాడు మండలంలోని సంతోషిమాత ఆలయం సమీపంలో వారు రహదారి దాటుతుండగా, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన దొడ్ల డెయిరీకి చెందిన పాల ట్యాంకర్ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బైక్ పైనుంచి పద్మావతి కిందపడిపోగా, ట్యాంకర్ చక్రాలు ఆమె తలపై నుంచి దూసుకెళ్లాయి. దీంతో తీవ్ర రక్తస్రావమై ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. భర్తకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. మృతురాలు కొప్పుల వేలమ సామాజికవర్గానికి చెందినట్లు సమాచారం. రంగంలోకి పోలీస్ యంత్రాంగం.. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే ప్రత్తిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) లక్ష్మీకాంతం తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై లక్ష్మీకాంతం కేసు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేశారు. రహదారిపై జరిగిన ఈ ఘోర ప్రమాదంతో ఆ ప్రాంతంలో కాసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు వాహనాలను క్రమబద్ధీకరించారు.

# సత్యదేవుని అన్నదాన పథకానికి విరాళాల వరద.. భక్తుల ఉదారత

### ఆకలి తీర్చే అన్నదాన ప్రభువుకు కానుకలు సమర్పించిన యాతపాలెం, ఉయ్యూరు దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

నవవిధ భక్తులలో మిన్నయైనది, కోటి పుణ్యాల ఫలప్రదాయిని అయిన అన్నదాన మహోత్సవానికి రత్నగిరిపై విరాళాల వరద కురిసింది. ముక్కోటి దేవతల స్వరూపుడైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి బుధవారం ఇద్దరు భక్తులు తమ ఉదారతను చాటుకుంటూ భారీ విరాళాలను సమర్పించారు. స్వామివారి సన్నిధికి వచ్చే ఏ ఒక్క భక్తుడూ ఆకలితో వెళ్లకూడదనే సత్సంకల్పంతో నడుస్తున్న ఈ నిత్య అన్నప్రసాద వితరణకు దాతలు పోటెత్తారు.

**వివాహ బంధం.. సత్యదేవుని పాదాల చెంత..**



తమ జీవితంలో అత్యంత మధుర ఘట్టమైన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని.. యాతపాలెం గ్రామానికి చెందిన జి. చిన్నారావు, అన్నపూర్ణ దంపతులు సత్యదేవుని సేవలో తరించారు. జూన్ 10వ తేదీన తమ పేరిట రత్నగిరిపై స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తకోటికి అన్నప్రసాద వితరణ చేయాలని వారు కోరారు. ఈ మేరకు రూ. 1,00,516 (అక్షరాలా లక్షా ఐదు వందల పదహారు రూపాయలు) నగదును దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావుకు భక్తిశ్రద్ధలతో అందజేశారు.

**ఉయ్యూరు భక్తుల భక్తి ప్రపత్తులు..**

అదేవిధంగా, కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన ప్రముఖ భక్తులు ఎస్. శివరామకృష్ణ, శ్రీపతి మాధవి దంపతులు సత్యదేవునిపై తమకున్న అచంచలమైన భక్తిని చాటుకున్నారు. రాబోయే జూన్ 19వ తేదీన స్వామివారి సన్నిధిలో తమ పేరిట నిత్య అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని కోరుతూ.. రూ. 1,01,116 (అక్షరాలా లక్షా వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళాన్ని ఏఈఓ శ్రీనివాసరావుకు హస్తగతం చేశారు.

**స్వామివారి ఆశీస్సులు:**

విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఏఈఓ శ్రీనివాసరావు గారు దాతల గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి, అనంతరం వారికి శేషవస్త్రాలను కప్పి, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి పవిత్ర ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. సత్యదేవుని కృపతో దాతల ఇళ్లు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.


- ముఖ్య అతిథిగా పాల్గొన్న కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ..
- యోగాసనాలు సాధన చేసిన 450 మంది అభ్యాసకులు

### కాకినాడ నగరపాలక సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో


# గాంధీనగర్ పార్కులో ఘనంగా 'యోగాంధ్ర' కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కాకినాడ గాంధీనగర్ పార్కులో 'యోగాంధ్ర' కార్యక్రమం జరిగింది. ఈ యోగా సాధన కార్యక్రమానికి కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కౌడా) చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ..మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్వీవీ సత్యన్నారాయణ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ ఎంఎస్.అలీతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై, స్వయంగా యోగా సాధన చేశారు.తొలుత పతంజలి యోగా సమితి గురూజీ రాఘవానంద, మహర్షి



పతంజలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. బ్రహ్మకుమారీస్ మరియు పతంజలి యోగా సమితి సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 450 మందికి పైగా యోగా అభ్యాసకులు, నగర వాసులు పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ కాకినాడ శాఖ ఇన్





చార్జి రజని దీదీ, సామర్లకోట శాఖ ఇన చార్జి లక్ష్మి యోగాసనాలు సాధన చేయించా రు. ఈ సందర్భంగా కౌడా చైర్మన్ తలాటం నాగ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం అద్భుతంగా మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని సమర్ధవంతంగా తగ్గించుకోవచ్చన్నారు. కాకి



నాడ నగర పలక సంస్థ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ అంతర్గత ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక అలవాటుగా మార్చుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ, ఆయుష్ సిబ్బంది, బ్రహ్మసమాజం ప్రతినిధు తదితరులు పాల్గొన్నారు.

### నడకుదురులో "వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్"

# కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కరప మండలం, నడకుదురు గ్రామం స్వర్ణ గ్రామ కార్యాలయంలో గురువారం "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్రమానికి కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూ ర్వ భరత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి జేసీ అర్జీలు, వినతులను సేకరించారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని కాకినాడ జిల్లాలో మండలస్థాయి ప్రతి గురువారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంతో గ్రామ స్థాయిలో ప్రజా



ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రెవెన్యూ, రీ సర్వే, భూ వివరాలు నమోదు, రైతు సేవా కేంద్రం రహదారి మంజూరు ఇతర అంశాలపై ప్రజల నుంచి అర్జీలు అందించారని జెసి తెలిపారు. ఈ కార్యక్రమం కింద అందిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా అధికారులను కలుసుకునే అవకాశం లభిస్తుందని, ఫిర్యాదుల పారదర్శకంగా, వేగం పరిష్కరించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిం చాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరప తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీ వో జె. శ్రీనివాసరావు,ఎంపీవో ఇతర అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్య

**-ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం ప్రైవేటు విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చెందుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం కొత్తపేట మండలం వాడపాలెంలో నిర్వహించిన 'బడి పిలుస్తోంది' విద్యార్థుల నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన స్వగృహం నుంచి ర్యాలీగా బయలుదేరి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. అనంతరం ఓ విద్యార్థిని ఇంటికి వెళ్లి అడ్మిషన్ ఫారాన్ని స్వయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. 'తల్లికి వందనం', 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్', 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సదుపాయాలను తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచడం, ప్రభుత్వం కల్పిస్తున్న ఆధునిక వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే 'బడి పిలుస్తోంది' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉత్తమ మార్కులు సాధించిన వాడపాలెం హైస్కూల్ విద్యార్థినిలను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు.

## మందపల్లి శనేశ్వరస్వామి దేవస్థానానికి భూమి విరాళం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట మండలం మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానానికి ఈతకోట గ్రామానికి చెందిన కర్రి వెంకటరావు భూమిని విరాళంగా అందజేశారు. ఈతకోట గ్రామ పరిధిలోని సర్వే నెం. 414/4లో ఉన్న ఐదున్నర సెంట్ల మెరక భూమిని దేవస్థానం పేరున రిజిస్ట్రేషన్ చేయించి దేవస్థానానికి సమర్పించారని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు జూన్ 10న రావులపాలెం సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. అనంతరం సంబంధిత పత్రాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజీ, చిలకమర్తి అనంతలక్ష్మి శ్రీనివాస్‌తో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం భూమి విరాళంగా అందించిన కర్రి వెంకటరావును దేవస్థాన అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు అభినందించారు.

## పసివాడి ప్రాణాలకు అండగా ఎమ్మెల్యే బండారు

### ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4 లక్షల వైద్యసాయం మంజూరు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స కొనసాగించలేని స్థితిలో ఉన్న ఓ పసివాడి కుటుంబానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.4 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించి బాధిత కుటుంబానికి ఊరట కల్పించారు. కొత్తపేట గ్రామానికి చెందిన యర్రంశెట్టి దుర్గా వరప్రసాద్–మహాలక్ష్మి దంపతులకు ఇటీవల రెండవ సంతానంగా బాబు జన్మించాడు. జననం అనంతరం శిశువుకు తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో రాజమహేంద్రవరం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ప్రస్తుతం శిశువు వెంటిలేటర్‌పై చికిత్స పొందు తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్య ఖర్చులు భారీగా పెరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని టీడీపీ నాయకుడు గుబ్బల మూర్తి ద్వారా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. శిశువు వైద్యానికి సంబంధించిన పత్రాలను సేకరించి స్వయంగా విజయవాడ సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4 లక్షల ఎల్ఓసీ మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. మంజూరైన సహాయానికి సంబంధించిన పత్రాలను గురువారం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ప్రస్తుతం తల్లి మహాలక్ష్మి కాన్పు అనంతరం కొత్తపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, శిశువు రాజమహేంద్రవరంలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తమకు అండగా నిలిచి వైద్యసాయం అందించడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి, గుబ్బల సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి మురళి, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిఎల్వోలు సమన్వయంతో పని చేయాలి

**-ఆర్డీవో దాసిరాజు**


ప్రజా భూమి ప్రతినిధి–పాలకొల్లు






సమన్వయంతో పనిచేయాలని ఆర్డిఓ దాసి రాజు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్ల అవగాహన సదస్సులలో ఆర్డీవో దాసిరాజు గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జన్మ ధ్రువీకరణ పత్రం పరిశీలించి నమోదు చేయాలని కోరారు. నోటీసు లేకుండా ఓట్లు తొలగించే అధికారం ఎవరికి లేదని, ఓట్లు పరిశీలన సమయంలో ఎవరైనా అడ్డు తగిలితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆర్డిఓ దాసిరాజు తెలిపారు. టిపిఓ వీరబ్రహ్మం, శి క్షణ అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కంబదూర్ షేక్ నబి రసూల్ చిరస్మనీయులు





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కంబదూరు షేక్ నబి రసూల్ ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్తగా అనేక సాహిత్య, సామాజిక సేవలతోపాటు కళా రంగానికి విశేషమైన సేవలు అందించిన చిరస్మనీయులని ప్రముఖ సాహిత్య విమర్శకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కంబదూర్ షేక్ నబి రసూల్ 74 సం అనారోగ్య కారణంగా బుధవారం అర్ధరాత్రి తనువు చాలించారు. ఆయన లేని లోటు సాహిత్య సామాజిక రంగాలకు తీరని లోటుఅని అన్నారు. ఆయన 1972 నుంచి 2003 వరకు రాష్ట్ర విద్యుత్ శాఖ సంస్థలో వివిధ హోదాలలో పని చేస్తూ అకౌంట్స్ ఆఫీసర్ గా కళ్యాణదుర్గంలో ఉద్యోగ విరమణ పొందారు. ఈయనకు నాటకాల అనుభవం కూడా ఉండేది, బస్మాసురుడిగా నాటకాన్ని రక్తికట్టించేవారు. సాహిత్యం పట్ల ఎక్కువ మక్కువ ఉండేది, కమ్మని కంఠం నాకు లేదు అంటూనే మంచి కవిత్వాన్ని అందించి గానం చేసేవారు," కమ్మని కంఠం నాకు లేదు" "నిత్య నవనీతం నబి రసూల్ సుభాషితం" అను రెండు పుస్తకాల్ని ముద్రించి, అందించారు సాహిత్య రంగాలలో ముఖ్యంగా జిల్లా రచయితల సంఘంలో దాదాపు మూడు దశాబ్దాల పాటు శాశ్వత సభ్యుడిగా వివిధ హోదాలలో పనిచేశారు అలాగే ఈయన సామాజిక కార్యక్రమాలు విస్తృతంగా పాల్గొనేవారు కరోనా టైంలో రెడ్ జోన్ ప్రాంతాలకు వెళ్లి ఆహారము, కూరగాయలు, మాస్కులు పంపిణీ చేస్తూ నిరుపేదలకు అండగా ఉండేవారు. జమీయత్ ఉ లేమా ఆధ్వర్యంలో అనంతపురంలో ముస్లిం నిరుపేదల గణాంకాలు సేకరించి అతి పేద ముస్లిం బాలురకు విద్యా, ఉపాధి, నిరాశ్రయులైన మహిళలకు ఉదార జీవన భృతి ఇప్పించే టటువంటి అనేక సేవలో అందించారు. నిరంతరము సేవా దృక్పథంతో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారితో కలిసి సామాజిక సేవా కార్యక్రమాలలో కృషి చేసిన గొప్ప మానవతా మూర్తి. ఆయన పార్థవ దేహం ముందు కవులు, రచయితలు కంబదూర్ షేక్ నబి రసూల్ జోహార్ అంటూ నినాదాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత డాక్టర్ శాంతి నారాయణ, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సురేష్, తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, ఉమర్ అలీషా సాహిత్య సమితి అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్, రచయితలు డాక్టర్ గిరిధర్ రాయ్, డాక్టర్ అంకె రామలింగయ్య, డాక్టర్ జూటూరు షరీఫ్, గుడిపాటి సూర్యం, సామాజిక సేవకులు ఆశ్రయ అనాథాశ్రమం నిర్వాహకులు ఎర్రగుంట్ల కృష్ణారెడ్డి, చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షులు చంద్రశేఖర్, బాలన్న, హెచ్ నాగలింగమయ్య, దాసన్న గారి కృష్ణమూర్తి, ప్రజా భూమి ప్రతినిధి డి రాజా హెన్నూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పై ఓటర్ల జాబితా నమోదు గురించి అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నమోదు గురించి అవగాహన కార్యక్రమం గురువారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అనంతపురం అర్బన్ నియోజ



కవర్గం కు సంబంధించి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం తాసిల్దార్ రాజా శిక్షణ తరగతుల్లో భాగంగా అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చుటకు ఉన్న విధివిధానాలను క్లుప్తంగా వివరించారు. అలాగే ఆయా బూత్ లెవెల్ ఏజెంట్లు మార్గదర్శిగా ప్రతి ఓటర్ కు బూత్ లెవెల్ అధికారికి అనుసంధాన సమన్వయంతో ఉండాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటర్లు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈనెల 15 నుంచి స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ఎస్. ఐ ఆర్) ప్రారంభం అవుతుందని వచ్చేనెల జులై 14 వరకు జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క బిఎల్ఓ, బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో వీళ్లతోపాటు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు కూడా పాల్గొనవలసిందిగా భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఇంటింటా సర్వే ప్రారంభం ప్రక్రియలో తమవంతుగా సహకరించాలని తెలిపారు. క్లెయిమ్స్ అభ్యంతర స్వీకరణ కొనసాగుతుందని ఫారం -6 ద్వారా కొత్త ఓటర్ నమోదు ఫారం -7 ద్వారా పేర్లతో తొలగింపు ఫారం-8 ద్వారా వివరాల సవరణ లేదా నియోజకవర్గం మార్పు తదితర అంశాలపై వివరించారు. ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉన్న క్లెయిమ్స్ నుపరిష్కరించిన అనంతరం ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తాసిల్దార్ రాజ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చే విధంగా భారత ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుందని అనంతపురం తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ నాగమణి, ఈ ఆర్ ఓ విజయలక్ష్మి, ఆయా బి ఎల్ ఎ, బిఎల్ఓ లు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మాజీ కార్పొరేటర్లు బాలాంజనేయులు, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి ఎక్సెల్ ఐఐటి ఉ నీట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అంబికా



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురంలో కళ్యాణదుర్గం బైపాస్ రోడ్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వాణి ఎక్సెల్ ఐఐటి - నీట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి నాణ్యమైన, విద్యతో పాటు మెరుగైన శిక్షణా సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం అన్నారు. కళ్యాణదుర్గం బైపాస్ ప్రాంతం రోజురోజుకు అభివృద్ధి చెందుతుండగా, ఇలాంటి పోటీ పరీక్షల శిక్షణా సంస్థలు ఏర్పాటు కావడం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఐఐటి, నీట్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ స్వస్థలంలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం అభినందనీయం అని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా శిక్షణ అందిస్తే, మరెంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయగలుగుతాం అన్నారు. ఈ అకాడమీని ఏర్పాటు చేసిన డైరెక్టర్ చలపతికి అభినందనలు తెలియజేస్తూ, ఇక్కడ శిక్షణ పొందే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళి, టిడిపి నాయకుడు వెంకటేశ్వర రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 'చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు' ర్యాలీని విజయవంతం చేయండి

### -పార్టీ శ్రేణులకు దీపికా వేణురెడ్డి పిలుపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమంలో ఏమాత్రం పురోగతి లేదని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చేపట్టిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేపట్టిన భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఈ మేరకు హిందూపురం పట్టణ, లేపాక్షి మండల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికా వేదిరెడ్డి మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమాత్రం అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం హిందూపురం పట్టణంలో చేపట్టిన ర్యాలీకి పట్టణ, మండల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామర వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, అన్ని అనుబంధం విభాగాల నాయకులు కార్యకర్తలు వైయస్సార్సీపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హిందూపురం పట్టణ, లేపాక్షి మండలం వైకాపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని సి. చెర్లోపల్లి వద్ద ఉన్న ఏపీ.మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026-27 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్లో 6వ, 8వ, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించిన ఉన్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 6, 9వ తరగతుల ప్రవేశాల కోసం ఈళనెల 24వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా 25వ తేదీ ప్రకటించడం జరుగుతుందని, సర్టిఫికేట్ పరిశీలన అనంతరం ఈ నెల 26వ తేదీ ప్రవేశం కల్పించనున్నట్టు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, మిగిలిన ఖాళీలను స్థానిక, స్థానికేతర అభ్యర్థుల నుండి నిబంధనల ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

### -జిల్లాలోని స్కూల్స్, కాలేజెస్ యాజమాన్యాలతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ కీలక సమావేశం




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడకుండా నిరంతరం గమనించాలి. విద్యార్థుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు వచ్చినా, స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులు సమన్వయం చేసుకుని వారిని ఆ వ్యసనాలకు దూరంగా ఉంచేలా కృషి చేయాలి. విద్యాసంస్థల పరిసరాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఈవ్ టీజింగ్లు జరుగకుండా నిఘా వేసేందుకు సిసిటీవి కెమెరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి. విద్యాసంస్థల్లో 'ఈగల్ క్లబ్స్' ఫామ్ చేయాలి, వీరికి పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తాం. పోలీసుల 'ఈగల్ విభాగం', స్థానిక పోలీసులు మరియు మహిళా పోలీసులు కలిసి విద్యార్థినులకు "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" పై నిరంతరం అవగాహన కల్పిస్తారు. అలాగే 'శక్తి టీమ్' సభ్యులు క్రమంతప్పకుండా క్యాంపస్‌లను విజిట్ చేసి మహిళా భద్రతపై సదస్సులు నిర్వహిస్తారు. ర్యాగింగ్, ఈవ్-టీజింగ్ కట్టడి విద్యాసంస్థలలో ర్యాగింగ్, ఈవ్-టీజింగ్ లకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదు. శక్తి బృందాలు, మహిళా పోలీసులచే ప్రత్యేక నిఘా ఉంచుతున్నాం. కళాశాలల్లో యాంటీ-ర్యాగింగ్ కమిటీలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి యాక్టివ్‌గా ఉంచాలి. మైనర్లు డ్రైవింగ్ చేయకుండా చూడాలి మరియు బైక్‌లపై వచ్చే విద్యార్థులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించేలా నిబంధనలు అమలు చేయాలి. విలువలతో కూడిన విద్య, కౌన్సెలింగ్ కేవలం మార్కులు, ప్రతిభ మాత్రమే కాకుండా విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి. చెడు నడతల వైపు వెళ్లే విద్యార్థుల్లో మార్పు తెచ్చేందుకు అర్హులైన టీచర్లతో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇప్పించాలి. సిబ్బంది వెరిఫికేషన్ పోక్సో నిందితులపై నిఘా విద్యాసంస్థల్లో పనిచేసే సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, ఇతర సిబ్బంది ప్రవర్తనపై ఏదైనా అనుమానం ఉంటే వారి వివరాలను పోలీసులకు పంపితే పూర్తి క్లారిటీ ఇస్తాం. అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించి, పోక్సో కేసుల్లో నమోదైన వారి జాబితాను పోలీసుల తరఫున విద్యాసంస్థలకు అందిస్తాం. అలాంటి హిస్టరీ ఉన్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల్లోకి తీసుకోకూడదు. స్కూల్ బస్సు డ్రైవర్లపై ప్రత్యేక నిఘా స్కూల్/కాలేజ్ బస్సు డ్రైవర్లపై యాజమాన్యాల పూర్తి నిఘా ఉండాలి. వారు మద్యం సేవించి వాహనాలు నడిపే అవకాశం ఉన్నందున, ఆ దిశగా యాజమాన్యాలు నిరంతరం నిఘా పెట్టాలి. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను ఖచ్చితంగా తనిఖీ చేయించుకోవాలి. అవగాహనల ద్వారా మాదకద్రవ్యాల వ్యతిరేక భావజాలం పెంపొందించవచ్చు అలాగే వ్యాసరచన, చిత్రలేఖనం, అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సదస్సులు, యువజన చైతన్య



కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించవచ్చని వివరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు ఎవరైనా విద్యార్థులు బానిసైనట్లు గుర్తించినట్లయితే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించడం ద్వారా వారికి తగిన కౌన్సెలింగ్ అందించి డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స కల్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా గంజా విక్రయం, రవాణా, వినియోగం లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఆపరేషన్ సేఫ్ పక్కాగా అమలు కావాలి "జిల్లాలో 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' పక్కాగా అమలు కావాలి. విద్యార్థుల భవిష్యత్తు, భద్రత విషయంలో ఎలాంటి అశ్రద్ధను సహించేది లేదు. విద్యాసంస్థల ఆవరణలో లేదా పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. యాజమాన్యాలు ఏ చిన్న అనుమానాస్పద సమాచారం ఉన్నా తక్షణమే 'డైల్ 100/112' లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి." ఈ సమావేశంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ వరదరాజులు, సిఐలు ధరణీకిశోర్ , క్రాంతికుమార్ , షేక్ జాకీర్ , వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్ , పుల్లయ్య, వలీబాషా, ఆర్ ఐ మధు, ఈగల్ విభాగం ఆర్ ఎస్ ఐ హనుమంతు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , లక్ష్మినారాయణ, శివ అనంతపురం జిల్లాలోని ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి-అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు

### -ఘనంగా విద్యార్థి అధికార ప్రమాణ స్వీకరణోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ వి.వెంకటేశ్వరరావు సూచించారు. హిందూపురం కిరికెర యల్. ఆర్. జి. పబ్లిక్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థి అధికారిక ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థి స్థాయి అనేది జీవితంలో చాలా గొప్పదన్నారు. ఈ దశలో ఏ లక్షణాలు నేర్చుకుంటే అవే లక్షణాలు వస్తాయని తెలిపారు. మంచి లక్షణాలను విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని సూచించారు. అలాగే చట్టాలపై కూడా




అవగాహన పెంచుకోవాలన్నారు. డ్రగ్స్ వంటి వాటి జోలికి వెళ్లకుండా ఉత్తమ పౌరులుగా ఎదిగి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యార్థులను ఎన్నుకొని బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. నాయకత్వ లక్షణాలు పిల్లలలో అలవడటానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని చెప్పారు. ఇందులో భాగంగా పాఠశాల సావనీరును న్యాయమూర్తి తదితరులు విడుదల చేశారు. కాగా పాఠశాల యాజమాన్యం న్యాయమూర్తి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యల్. ఆర్. జి. విద్యాసంస్థల కార్యదర్శి బాలసుందరం, ఎల్.ఆర్.జి. నాయుడు జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాచారి, మండల విద్యాధికారి డాక్టర్ గంగప్ప అదనపు విద్యాధికారి ప్రకాష్, చిలమత్తూరు మండల విద్యాధికారి సాల్మన్ రాజ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# భారమవుతున్న చదువు...!!

### -ఉమ్మడి అనంతలో విద్య పేరుతో వందల కోట్ల వ్యాపారం -ఫీజుల పేరిట తల్లిదండ్రులపై మోయలేని భారం

### -పుస్తకం పట్టకముందే లక్షల బిల్లులు... -ప్రభుత్వ నిబంధనలకు ప్రైవేట్ స్కూళ్ల పాతర

### -ప్రభుత్వ బడుల్లో ఉచిత సదుపాయాల హామీ -క్షేత్రస్థాయిలో ఇంకా కనిపించని అమలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన సమయంలో తల్లిదండ్రుల చేతుల్లో మాత్రం ఫీజుల బిల్లులు దర్శనమిస్తున్నాయి. పిల్లల భవిష్యత్తు కోసం ఎంత ఖర్చైనా భరిద్దామనుకునే తల్లిదండ్రుల ఆత్మీయతను ప్రైవేట్ విద్యాసంస్థలు ఆదాయ వనరుగా మార్చుకున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు సమాజ అభివృద్ధికి పునాదయిన విద్య.. ఇప్పుడు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారంగా మారిందనే ఆవేదన వినిపిస్తోంది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలల గంటలు మోగాయి. విద్యార్థులు కొత్త ఆశలతో తరగతి గదుల్లోకి అడుగుపెడుతుంటే, తల్లిదండ్రులు మాత్రం ఫీజుల భారం, పుస్తకాల ఖర్చులు, యూనిఫాంల కొనుగోళ్లతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు విద్య సామాన్యుడి హక్కుగా ఉండగా నేడు అది మధ్యతరగతి, పేద కుటుంబాలకు భారంగా మారుతోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యా రంగం ఇప్పుడు భారీ వ్యాపారంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ నుంచే తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందాల్సిన ఉచిత సదుపాయాలు కూడా ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**జిల్లాలో 8,970 పాఠశాలలు... 3.80 లక్షల మంది విద్యార్థులు..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 8,970 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 3,841 ప్రభుత్వ పాఠశాలలు, 5,129 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో సుమారు 3.80 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య, విద్యా సంస్థల విస్తరణను చూస్తే జిల్లాలో విద్యారంగం ఎంత పెద్ద స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఇంత భారీ విద్యా వ్యవస్థ ఉన్న జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

**అడ్మిషన్ అంటేనే ఆర్థిక పరీక్ష..!** :అనంతపురం, హిందూపురం, ధర్మవరం, కదిరి, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం తదితర ప్రాంతాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడమే సాధారణ కుటుంబాలకు పెద్ద పరీక్షగా మారింది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ స్థాయిలోనే రూ.25 వేల నుంచి రూ.80 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. హైస్కూల్ స్థాయికి చేరేసరికి ఈ మొత్తం లక్ష రూపాయలు దాటుతోంది. ఇంటర్మీడియట్‌లో ఐఐటీ, నీట్, ఫౌండేషన్, రెసిడెన్షియల్ కోర్సుల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో "చదువు కంటే ఫీజులే పెద్ద పరీక్షగా మారాయి" అని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**వ్యాపారంగా విద్యాహక్కు...:** విద్యాసంస్థలు తెరుచుకున్న తొలి రోజే ఉమ్మడి అనంత జిల్లాలో వేలాది కుటుంబాల మనసుల్లో మెదులుతున్న ప్రశ్న ఇదే. ఒకవైపు ప్రైవేట్ పాఠశాలల ఫీజుల భారం... మరోవైపు ప్రభుత్వ హామీల అమలులో జాప్యం... ఈ రెండింటి మధ్య విద్యార్థులు, తల్లిదండ్రులు నలిగిపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ స్పందించి ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలు వెంటనే అందిస్తేనే "చదువు భారంగా కాదు... బంగారంగా" మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున డిమాండ్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ కళాశాలలు ఫీజుల పేరిట తల్లిదండ్రులను దోచుకోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు భారీ ఫీజులు, అదనపు చార్జీలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడుతోందన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంలు, బూట్లు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లను అరికట్టాలని, లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శుక్రవారం 12 జూన్ 2026

# పాఠశాల పరిశుభ్రతకు 'మన ఊరికోసం' సేవా స్ఫూర్తి

- వెంకటేశ్వరాపురం జెడ్పీ హైస్కూలులో శ్రమదానం చేపట్టిన స్వచ్ఛంద సేవకులు
- పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, వ్యర్థాల తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ తమ సొంత ఆస్తిగా భావించి వాటి అభివృద్ధి, పరిశుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల కమిటీ చైర్మన్ బండి ఓబిలేశు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, గ్రామంలో పలు సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకరిస్తున్న 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల పరిసరాలను శుభ్రపరచడం ద్వారా విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించారని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తా సుధీర్ రాయల్, ఉప్పల రామకృష్ణ, సామల చెంగయ్య, జానపాటి కృష్ణయ్య, సుబ్బరాయుడు, సామల రాజి, సుబ్బలక్షుమ్మ, సుబ్బరత్న, గౌడ ఆనంద్, సిరివల్లి, సుబ్బారావు, సామల కుమార్, సిరిసాల ఓబిలేశు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- పరిపాలనలో విఫలమైన కూటమి ప్రభుత్వం
- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం : ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలని,పెట్రోల్ డీజిల్ పెంచిసామాన్యుని నడ్డి కూటమి ప్రభుత్వ విడుస్తుందని, కాలము ఎప్పుడు ఒకే మాదిరి ఉండదు మనకు మంచి రోజులు వస్తా యి, సహనంగా పనిచేయండి, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో మరణించిన వారికి, గాయపడిన వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, మరణించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్న అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో సామాన్యులతో పాటు రైతులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. నిత్యవసర సరుకులు వంటనూనెలు అమాంతంగా కూటమి ప్రభుత్వంలో పెరిగాయన్నారు. ప్రతి కార్యకర్త సహనంగా పనిచేయాలని మనకు మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో ఏమీ అభివృద్ధి జరగలేద న్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# దుబాయ్‌లో టాక్సీ డ్రైవర్ ఉద్యోగాలకు అవకాశం..!

## -ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో నియామకాలు

## - జూన్ 28 వరకు దరఖాస్తుల స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి,కడప: విదేశాల్లో ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శుభవార్త అందించింది. దుబాయ్ (యూఏఈ)లో టాక్సీ డ్రైవర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఏ. సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు 25 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుష అభ్యర్థులు అర్హులు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు చెల్లుబాటు అయ్యే భారతీయ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులు నెలకు సుమారుగా 4000 నుంచి సుమారుగా 5000 వరకు సంపాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యూఏఈ డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు వసతి సౌకర్యాన్ని సంస్థ కల్పించనుండగా, వీసా మరియు విమాన ప్రయాణ ఖర్చులను కూడా యాజమాన్యమే భరిస్తుందన్నారు. అభ్యర్థులు బయోడేటా, పాస్‌పోర్ట్ కాపీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హత ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల నమోదు చివరి తేదీ జూన్ 28 కాగా, ఇంటర్వ్యూలు జూన్ 29న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలు కడప నూతన కలెక్టరేట్‌లోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం, ఎఫ్-6, ఓ బ్లాక్‌లో గల ఎంసీసీ కేంద్రంలో జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు : 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతకు ఆయన పిలుపునిచ్చారు.

# ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు

## ఆలయ అభివృద్ధికి సహకరించండి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినా ధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషే కం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువా రం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి : ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైకుంఠ రథాన్ని (జనాజా) ప్రారంభించిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట రాజారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న నూర్ భాషా సంఘ జిల్లా వైసీపీ యూత్ లీడర్ నాగూరు అనిల్ బాబా ఏర్పాటు చేసిన ఉచిత వైకుంఠ రథాన్ని (జనాజా) గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి , మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగూర్ అనిల్ బాబా ముస్లిం సోదరుల కొరకు ఉచితవైకుంఠ రథాన్ని (జనాజా) ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నా రు. ఎవరైనా ముస్లిం సోదర సోదరీమణులు మరణించినప్పుడు ఈ రథం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అవకాశాన్ని ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. నాగూర్ అనిల్ బాబా ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేపట్టి ముందుకెళ్లాలని వారన్నారు. అంతకుముందుగా అక్కడికి చేరుకున్న వారికి నాగూరు బాబా ఘన స్వాగతం పలికి దుశ్యాలు వాళ్ళతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు వరప్రసాద్, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లె కిషోర్ , తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# యోగా దినచర్యలో భాగమయితే రోజంతా మానసిక ప్రశాంతత

ప్రజాభూమి,పులివెందుల

యోగా దినచర్యలో భాగమయితే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆర్డీఓ చిన్నయ్య, డి. ఎస్. పి మురళి నాయక్ మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు అన్నారు. యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణం లో పులివెందుల డి. ఎస్. పి. మురళీనాయక్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ యోగా థీమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు వెంకట్రామ్ రెడ్డి మనిషి మనుగడకు యోగా అవసరం గురించి తెలియచేసే కార్యక్రమానికి హాజరైన వారితో యోగా ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్ప కుండా యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తాయని,దీనివల్ల ఒత్తిడి తగ్గి, రోగనిరోధక శక్తి పెరుగుతుం దన్నారు . ముఖ్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని క్రమం తప్పకుండా ప్రతి రోజు ఒక గంట యోగ సాధన చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అంధులకు అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండవారి పల్లె గ్రామానికి చెందిన రైతు బిడ్డ, యూట్యూబ్ పులివెందుల హరి జన్మదినాన్ని పురస్కరించుకొని అంధులకు మాంసంతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని మనోహర్ గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మా ఊరి సినిమా, రిచ్ కిడ్ సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి హాజరై కేకును కట్ చేసి అంధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రామ్మోహన్ మాట్లాడుతూ యూట్యూబ్ హరి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామ న్నారు. అనంతరం మా ఊరి సినిమా, రిచ్ కిడ్ ప్రొడ్యూసర్ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ హరి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెళ్లి రోజు నాడు వృధా ఖర్చు చేయకుండా అందులకు, వృద్ధులకు, అనాధలకు అన్నదాన చేయడం ఎంతో పుణ్యం అన్నారు. ప్రతి ఒక్కరుఏదో ఒక సేవా కార్యక్రమా న్ని చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, రాఘవేంద్ర రెడ్డి, చిక్కని హరికుమార్ ,భాష, కుల్లా యప్ప, చిన్న,ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -పోరుమామిళ్ల తాసిల్దార్ విజయ్ కుమార్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల లోని పద్మావతి కళ్యాణ మండపంలో శుక్రవారం జరగబోయే ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలంలోని అన్ని శాఖల అధికారులకు పోరుమామిళ్ల మండల తాసిల్దార్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో బాగా శుక్రవారం జరగబోయే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జాయింట్ కలెక్టర్ నిధిమీనా, మరియు జిల్లా అధికారులు,బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్‌లు పాల్గొంటున్నారని అందువల్ల ప్రతి మండలాధికారి తప్పనిసరిగా హాజరుకావాలని ఎవరైనా హాజరు కాకుంటే వారికి మేము బాధ్యులంకామని అంతే కాకుండా ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు అంతేకాకుండా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వారి సమస్యలు కలెక్టర్ గారి దృష్టికి స్వచ్ఛందంగా చెప్పుకోవచ్చని వారు తెలిపారు.

# ఆర్ఎంపీలు పరిమిత వైద్యం మాత్రమే చేయాలి: డాక్టర్ రంగలక్ష్మి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సిద్ధవటం గ్రామంలో వైద్యాధికారిణి డాక్టర్ పి. రంగలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ క్లినిక్‌లను సందర్శించిన ఆమె, ఆర్ఎంపీలు ప్రజలకు ప్రథమ చికిత్స, ఆరోగ్య సలహాలు మాత్రమే అందించాలని, సూదులు, సెలైన్‌లు, ఆక్సిజన్, ఆపరేషన్లు, అబార్షన్లు వంటి వైద్య సేవలు అందించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అనంతరం క్షయవ్యాధితో బాధపడుతున్న మహిళను పరామర్శించి మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు వెళ్లాలని సూచించారు. అలాగే ఎస్సీ బాలికల వసతిగృహాన్ని సందర్శించి పరిశుభ్రత, తాగునీటి ట్యాంకుల శుభ్రతపై సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, అలాగే 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమం కింద బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, సూపర్‌వైజర్ మౌలాలి, ఏఎన్ఎం శారద, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ టీచర్ సరోజమ్మ, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సరస్వతి, ఆశా కార్యకర్త ఓబులమ్మ పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల ఆక్రమణకు యత్నం..

## -తహసీల్దార్ జోక్యంతో నిలుపుదల



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని శాఖరాజుపల్లి గ్రామంలో నిరుపేదలకు మంజూరైన ఇంటి స్థలాలపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 460లో 2012 లో పక్కా గృహాల నిర్మాణం కోసం లబ్ధిదారులకు మంజూరు చేసిన స్థలాలను కొంతమంది స్థానికేతరులు జేసీబీ యంత్రాలతో చదును చేసి ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపించారు. ఖాళీ స్థలాలు కనిపిస్తే భూ బకాసురులు రెచ్చిపోతూ నిరుపేదల ఇంటి స్థలాలు, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ స్పందిస్తూ, సర్వే నంబర్ 460లో జరుగుతున్న పనులు తమ దృష్టికి రావడంతో వెంటనే నిలిపివేశామని తెలిపారు. సంబంధిత రికార్డులను పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని, అప్పటి వరకు ఎవరూ ఎలాంటి పనులు చేపట్టరాదని ఆదేశించినట్లు చెప్పారు. ప్రభుత్వ భూములు లేదా రెవెన్యూ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాధవరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...

## -యువత క్రీడారంగంలో రాణించాలి: లోకేష్ రాజు



ప్రజాభూమి, సిద్ధవటం: యువత క్రీడారంగం పట్ల ఆసక్తి పెంపొందించుకుని ప్రతిభ చాటాలని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చమర్తి తనయుడు లోకేష్ రాజు అన్నారు. మండలంలోని పార్వతీపురం గ్రామ ప్లేగ్రౌండ్‌లో గురువారం క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26 జట్లతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో తొలి రోజు సిద్ధవటం, మాచుపల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ఈ నెలాఖరులో బహుమతులు అందజేస్తామని చెప్పారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి దారపునేని రాజానాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, నాగమునిరెడ్డి, వీరనాల రామచంద్రయ్య, మామిడి సుబ్బారెడ్డి, నాగభూషణం, పార్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జరగబోయే ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ కైవశం

## ర్యాలీలో పాల్గొన్న పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా సాగిందని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. గురువారం టిడిపి కార్యాలయం లో రెండేళ్ల పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. అనంతరం బైక్ ర్యాలీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పట్టణంలో బైకులలో చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, బీటెక్ రవి నాయకత్వం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీని కొనసాగింప చేశారు బైక్ ర్యాలీ పూలంగల కూడలికి చేరుకున్న అనంత రం ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పులివెందులను టిడిపి కైవశం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో పులివెందులలో వారు చేసింది ఏముందో చెప్పాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం పెద్ద రంగాపురం బ్రాహ్మణపల్లె గ్రామాలలో రోడ్లు తవ్వి అలాగే వదిలేయడంతో అధ్వానంగా ఉన్నాయన న్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న కూడా రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలను అందించిన ఘనత కూటమి ప్రభుత్వమే అన్నారు. రైతులు ఇబ్బందు లు పడకుండా కాలువలకు నీళ్లు ఇచ్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి , పేర్ల పార్థసారథి రెడ్డి ,వంగల శశిభూషణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి, మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, తూగుట్ల మధుసూదన్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ రమణారెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, దేవి రెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథరెడ్డి, టిడిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయ క్షేత్రం నందు రేపు గెంజి మునిక్రిష్ణయ్య యాదవ్ 9 వ వర్ధంతి సందర్బంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామంలో నివసించు గెంజి మునిక్రిష్ణయ్యయాదవ్ తనయుడు గెంజి భానుప్రకాష్ యాదవ్ రేణిగుంట అభయక్షేత్రం నందు వికలాంగులు, వృద్ధులు,మతిస్థిమిత్తం లేనివారు మరియు బాటసారులకు సుమారు 200 మందికి పైగా భోజన సదుపాయాన్ని కల్పించనున్నారు.అభయక్షేత్రం నందు వికలాంగులు, మానసిక వైకల్యం కలిగి ఉన్న వారితో గెంజి భానుప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని, మానత్వానికి ప్రతీక అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నా మాతృమూర్తి గెంజి సుబ్బమ్మ,నా సహధర్మచారిణి గెంజి నిర్మల మరియు అక్క చెల్లెళ్ళు ముఖ్య పాత్ర వహించారు.

## రేపే శని త్రయోదశి

**శ్రీ ఛాయామార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**
**ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి తైలాభిషేకం**
**:ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ**



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. శనివారం శని త్రయోదశి (13 వ తేది) రోజున శ్రీ శనీశ్వర స్వామి ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పి. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం జరుగుతుంది. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేస్తారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేస్తారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. సర్వ దోషాలకు నివారణ అయ్యేవిధంగాభక్తులచే గోపూజ కార్యక్రమం ఉంటుంది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని త్రయోదశి రోజున శని ప్రభావం కలిగి రాశులు మేషం మీనం కుంభం ధనస్సు సింహరాశి గల భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.ముఖ్యంగా శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరమని, శని దశ 19 సంవత్సరాలు జీవిత కాలంలో ఉంటుందని, ఆ సమయంలో మనం చేసే ప్రతి కార్యము పుణ్యదాయకమై ఉండాలని, కర్మఫల దాత శనీశ్వరుని అత్యంత పుణ్యకాలమని తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు చల్లటి పానీయాలు , అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.

## హనుమంత వాహనంపై శ్రీరామచంద్ర స్వరూపంలో గోకులానందుని దివ్య విహారం

**భక్తులపై కరుణాకటాక్షాలు కురిపించిన శ్రీ వేణుగోపాలస్వామి**
**గోవింద నామస్మరణలు, కర్పూరహారతులతో మారుమోగిన కార్వేటినగరం**



ప్రజాభూమి ప్రతినిధి కార్వేటినగరం

కార్వేటినగరం శ్రీ రుక్మిణి--సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం జరిగిన హనుమంత వాహనసేవ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. స్వామివారు శ్రీరామచంద్రుని అలంకారంలో హనుమంత వాహనంపై విరాజిల్లుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల ఆరో రోజు సందర్భంగా హనుమంతునిపై ఆసీనులైన శ్రీ వేణుగోపాలస్వామివారు త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువు శ్రీరాముడిగా అవతరించిన మహోన్నత ఘట్టాన్ని స్మరింపజేశారు. స్వామివారి దివ్య మంగళవిగ్రహాన్ని దర్శించిన భక్తులు ఆనందభాష్పాలతో పరవశించిపోయారు. వాహనసేవ మార్గమంతా భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, గోవింద నామసంకీర్తనలు, మంగళవాయిద్యాలు ఉత్సవానికి విశేష శోభను చేకూర్చాయి. ఆగమ శాస్త్రాల ప్రకారం హనుమంత వాహనంపై శ్రీరామ స్వరూపంలో దర్శనమిచ్చే స్వామివారిని సేవించడం ద్వారా భోగమోక్షాలు, జ్ఞానవిజ్ఞానాలు, అభయం, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని విశ్వసిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గజవాహనంపై స్వామి వారు భక్తులను కటాక్షిస్తారు. 7వ రోజు శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగి భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ వాహనసేవలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది అంగన్వాడీ కేంద్రాలు సిడిపిఓ మెహబూబి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

జూన్ ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఈరోజు గూడూరు ప్రాజెక్టు పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ నందలి సాధుపేట అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ యస్.కె. మహబూబి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు నడపబడుతున్నాయని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీ కేంద్రాలని మూడు సంవత్సరాల నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలని పిలుపునిచ్చారు. పునాది బాగుంటే పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని,అదే విధంగా పూర్వ ప్రాథమిక విద్యతో పాటుఅనుబంధ పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ నిర్వహిస్తారని తల్లులకు అవగాహన కలిగించారు. సూపర్వైజర్ సుజన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సురక్షితమైన ప్రేమపూర్వకమైన వాతావరణం లో పిల్లల సర్వతో ముఖ అభివృద్ధి జరుగుతుందని, ఈ సేవలు ఉచితంగా అందించబడతాయని, కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలో చేర్పించాలని అవగాహన కలిగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త వాని. మోతిజాన్ సహాయకురాలు సులోచన, తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అశోక్ నగర్ 3, నలజాలమ్మ వీధి, నమాజ్ కట్ట, పార్క్ అంగన్వాడీ కేంద్రాలలో, కార్యకర్తలు సుజిత, సుభాషిణి, లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.

## చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం

- పాడిపేట పంచాయతీ రూపురేఖలు మార్చిన ఎన్డీఏ ప్రభుత్వం
- ఎన్డీఏ ప్రభుత్వంతో పాడిపేటకు నూతన రూపు.
- వేగవంతమైన అభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని, ముఖ్యంగా తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయతీ దినదినాభివృద్ధి చెందుతూ ఆదర్శ పంచాయతీగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ పాడిపేట గ్రామ అధ్యక్షుడు కేశవన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాడిపేట పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యామ్నాయ రోజులలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని వివరించారు. అదేవిధంగా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల కారణంగా పాడిపేట పంచాయతీ, ముఖ్యంగా శేషాద్రి నగర్ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, ప్రజల్లో సంతృప్తి నెలకొందని తెలిపారు. ఈ సందర్భంగా పాడిపేట పంచాయతీ ప్రజల తరపున, ముఖ్యంగా శేషాద్రి నగర్ వాసుల తరపున చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి వెంకట మణి ప్రసాద్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కేశవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.

## నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రుద్రాభిషేకం, రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించిన కోలా ఆనంద్





ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జీ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ గారు నాయకత్వంలో ప్రియతమా ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రుద్రాభిషేకం మరియు రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించడం జరిగినది. దేశ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా దేశ ప్రధానమంత్రిగా పరిపాలించిన ఘనతను సాధించిన మోడీ గారి నాయకత్వం వర్ధిల్లాలని ఆయాయురాగ్యాలతో పాటు మరెంత శక్తిని ప్రసాదించాలని ఆయన పేరుతో ముక్కంటీశ్వరుని ఆలయంలో భక్తీ శ్రద్ధలతో పూజలు నిర్వహించడమైనది. దేశాన్ని "సంక్షేమం-అభివృద్ధి" దేశ రక్షణతో పాటు భారత్ ను ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు మోడీ గారికి శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని రుద్రాభిషేకం మరియు రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ 7 శతాబ్దాల నాటి నెహ్రూ గారి పేరున ఉన్న 4,398 రోజుల పరిపాలన చరిత్రను జూన్ 10న అధిగమించి నేటితో 4,400 రోజులు పూర్తి చేసుకుని, అవినీతి రహిత ప్రధానిగా ఎక్కువ కాలం పని చేసిన ఎలక్టెడ్ పీఎంగా నరేంద్ర దామోదర దాస్ మోడీ నిలిచారని కోలా ఆనంద్ తెలిపారు. భారతదేశ రాజకీయ చరిత్రలో అత్యధిక కాలం 4,400 రోజుల ప్రయాణంలో ఒక సమర్థవంతమైన, సుసంపన్నమైన మరియు స్వావలంబన గల నవభారత నిర్మాణంలో ఒక స్వర్ణయుగం లాంటిది. కోట్లాది మంది భారతీయుల నమ్మకం, ప్రేమ మరియు అపారమైన ప్రజాదరణకు ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ నేటికి 4,400 రోజుల సుదీర్ఘ సేవయే నిదర్శనమని మోడీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. యావత్తు భారతావని దేశం కోసం, ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం ఆయన బాటలో నడవాలని యువత ఆదర్శంగా పనిచేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి కారకుడైన సీఎండీ ప్రభాకర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి సుప్రీం కోర్ట్ రిటైర్డ్ జడ్జిచేన్యాయవిచారణ జర్పించాలి

**- కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి - డి పి పోలయ్య ఐఎఫ్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు**



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదానికి కారకుడైన ప్లాంట్ సిఎండి ప్రభాకర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయావిచారణ జరిపించాలి, ప్రభుత్వం బాధ్యత వహించాలి. మరణించిన కార్మికుల కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, ప్రమాదంలో గాయపడిన బాధితులకు రూ. 50 లక్షల చొప్పున ప్రకటించాలి. మెరుగైన వైద్యాన్ని అందించాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్ టియు జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తూ గూడూరు లోని రిటైర్డ్ అధికారుల భవనం లో ఐ ఎఫ్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాండింగ్ లిఫ్ట్ చేస్తుండగా జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది కార్మికులు మృతి చెందారు 5 కార్మికులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో మేరుగైన వైద్యం అందించాలి. బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,హోం మంత్రి అనిత వారి ఆవేదన అర్థం చేసుకోకుండా కార్మికులపై దురుసుగా ప్రవర్తించడం దురదృష్టకరం. వైజాగ్ ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగినప్పుడు యాజమాన్యాలు కోటి రూపాయలు ఎక్రేషియా ప్రకటించిన సందర్భం ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి గురించి స్టీల్ ప్లాంట్ పరిరక్షణ గురించి అడిగిన కార్మికులపై రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ ఈ విధంగా వ్యవహరించడం బాధాకరనన్నారు. ఇప్పటికైనా ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ ప్లాంట్ లో జరిగినటువంటి ఘటన ముందుగా పసిగట్టిన కార్మికులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల 8మంది కార్మికుల మృతికి కారకులు యాజమాన్యమే న న్నారు. రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైనది కాదని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వీర్యం చేయటం కోసమే ప్లాంట్లో పనిచేసే 9,000 మంది కార్మికులను తొలగించారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 11 వందల కోట్ల రూపాయలు తిరిగి అప్పు కింద కేంద్రం జం చేసుకుని ఒక పైసా కూడా ఇవ్వకపోవడం విశాఖ ఉక్కుపట్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపించింది అన్నారు. ఇప్పటికైనా విశాఖ అభివృద్ధికి కార్మికుల డిమాండ్ కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం వచ్చి అభివృద్ధి చేయాలని లేని పక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మిక సంఘాలు కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కె చంగల్ రావు,ప్రగతి శీల జిల్లా మహిళా కన్వీనర్ బి మమత,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డి నవ కోటి పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి

**భక్తజన సందోహంతో కళకళలాడిన బ్రాహ్మణపట్టు.**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి సమీపంలోని బ్రాహ్మణపట్టు గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న రంగనాథ స్వామివారి ఆలయంలో నేడు ఉదయం హనుమంత వాహనోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్ఛారణల నడుమ ఉత్సవమూర్తులను హనుమంత వాహనంపై అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. స్వామివారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. హనుమంతుడు భక్తి, శక్తి, సేవాభావానికి ప్రతీక అని, ఆయన వాహనంపై శ్రీ ప్రసన్న రంగనాథ స్వామివారు విహరించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ ఉత్సవాన్ని తిలకించడం ద్వారా భక్తులకు సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు.బ్రాహ్మణపట్టు గ్రామ ప్రజలు ఈ హనుమంతవాహనోత్సవాన్ని ప్రతి సంవత్సరం దిగ్విజయంగా నిర్వహిస్తూ స్వామివారిపై తమకున్న అపారభక్తిని చాటుకుంటున్నారు. గ్రామస్తుల ఐక్యత, సహకారంతో ఉత్సవాలు సంవత్సరానికొకసారి మరింత వైభవంగా జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ ఆపాలి- సి.ఐ.టి.యు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజు గూడూరు మున్సిపల్ కార్యాలయం



ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ 14 కీలక విభాగాలను పి.పి.పి పద్ధతిలో ప్రైవేటీకరించాలని, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం సరిగా లేదని,మున్సిపాలిటీలలో జరిగే లోపాలను సరిదిద్ది,ప్రభుత్వపరంగా పౌర సేవలు నిర్వహించాలి గాని, ఈ విధులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల దశాబ్దాల తరబడి ప్రజారోగ్యం-పర్యావరణం-పరిరక్షణకు-ఎండలు-వానలు-వరదలు- తుఫానులు-కరోనా-వంటి ప్రకృతి వైపరీత్యాలతో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు తీవ్రం నష్టం చేకూరుస్తూ ఉందని,అంతేగాక ప్రజలు పట్టణ ప్రజానీకానికి ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరగడానికి దారితీస్తుందని, కనుక ప్రభుత్వం ప్రైవేటీకరణ విషయంలో పునరాలోచించి ప్రజా అనుకూలమైన విదానం తీసుకురావాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం గూడూరు ఇన్ ఛార్జ్ కమిషనర్ డి.సోమశేఖర్ కి నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధారా కోటేశ్వరరావు, గూడూరు సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య మున్సిపల్ సంఘ సహాయ కార్యదర్శి జి.మని, భూలోక మురళి నాయకులు బి. అనిల్, యస్.సుబ్రహ్మణ్యం, ఆర్.ఆనంద్, జి.మేరీ,పి.బి. పెంచలమ్మ,కె.పద్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు కెనరా బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్య వైఖరి....

**ఇబ్బందిపడుతున్న పొదుపు మహిళలు, వినియోగదారులు.**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు కెనరా బ్యాంకు సిబ్బంది ముఖ్యంగా బ్యాంకు మేనేజర్ మరియు పి. ఒ. ల నిర్లక్ష్య వైఖరి తో పొదుపు మహిళలు మరియు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీరిపై కెనరా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గూడూరు మాజీ మునిసిపల్ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ, గూడూరు కెనరా బ్యాంకు లో మాలవ్య నగర్ కు చెందిన మహిళలు గత 10 సంవత్సరాల క్రితం పొదుపు గ్రూప్ గా ఏర్పడి ఆదర్శ పొదుపు లక్ష్మి గ్రూపు పేరిట గ్రూపు నడుపు చున్నారు. వీరు 2023సంవత్సరం ఫిబ్రవరి లో లోను తీసుకొని ఏప్రిల్, 2026కి పూర్తిగా లోన్ తిరిగి చెల్లించడం జరిగింది. సదరు పొదుపు గ్రూపులో కొందరు సభ్యులు మానేస్తుండడం తో సభ్యులందరు కలిసి సదరు ఆదర్శ పొదుపులక్ష్మి గ్రూపు ను రద్దు చేసుకొని, పొదుపు లో ఉన్న డబ్బులు సభ్యులు తీసుకొనేవిధం గా తీర్మానం చేసి మెప్మా అధికారుల చేత సంతకాలు చేయించి



గూడూరు కెనరా బ్యాంకు నందు గత 45 రోజులు క్రితం ఇవ్వడం జరిగింది. 45 రోజుల నుండి వారానికి 3 సార్లు చొప్పున గ్రూపు లీడర్లు, సభ్యులు 45డిగ్రీల ఎండ లో మాలవ్య నగర్ నుండి కెనరా బ్యాంకు చుట్టూ నేటికీ తిరుగుతున్న, బ్యాంకు మేనేజర్, పి. ఒ. ఇరువురు సరైన సమాధానం చెప్పకుండా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా తిప్పుకుంటున్నారు. ఈ విషయం మెప్మా మోటివేటర్, సి. ఒ. కి కూడా తెలియచేసాము. వారు వెళ్లి అడిగినా వారికీ కూడా సరైన సమాధానం చెప్పకుండా బాధ్యతరాహిత్యం గా నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్నారు. ఒక పొదుపు అకౌంట్ క్లోజ్ చేసి, వారి పొదుపు సొమ్ము వారి అకౌంట్ల లో వేయడానికి ఇన్ని సార్లు తిప్పి, ఇన్ని రోజులు సమయం తీసుకుంటుందా? దయచేసి కెనరా బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి సదరు మేనేజర్, పి. ఒ.. పై శాఖపరమైన చర్యలు తీసుకొని, సదరు పొదుపు గ్రూపు అకౌంట్ క్లోజ్ చేసి, వారి పొదుపు సొమ్ము ను వారి అకౌంట్ల లో జమ చేయాలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బ్యాంకు అంబుడ్స్ మన్ కు ఫిర్యాదు చేయగలమని తెలియచేయడమైనది

## కరకంబాడి గంగ జాతరలో అమ్మవారిని దర్శించుకున్న, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.



గురువారం,రేణిగుంట మండలం, కరకం బాడి గంగమ్మ జాతర సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు జాతర కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు అమ్మవారిని, దర్శించు కున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి, కాయా కర్పూరం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు,ఈ సందర్భంగా కోలాఆనంద్ మాట్లాడుతూ, కరకంబాడి గ్రామప్రజలు ఎల్లవేళలా అష్టశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో, వర్ధిల్లాలని అమ్మవారిని, వేడుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో రేణిగుంట మండల , ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు , తదితరులుపాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు విషాదాంతం.. తెలుగు గంగ కాలువలో యువకుడి మృతదేహం లభ్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలానికి ఆనుకుని ఉన్న సూళ్లూరుపేట మండలం మతకముడి గ్రామానికి చెందిన యువకుడు కొండూరు ప్రకాష్ (21) అదృశ్యమైన ఘటన విషాదాంతంగా ముగిసింది. రెండు మండలాల పరిధిలో కలకలం రేపిన ఈ ఘటనలో ప్రకాష్ మృతదే హం సత్యవేడు మండలం పెద్ద ఈటిపాక పంచాయతీ పరిధిలోని రాచపాలెం గ్రామ సమీపంలోని తెలుగు గంగ కాలువలో గురువారం లభ్యమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కొండూరు ఆదిరెడ్డి కుమారు డైన ప్రకాష్ బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. గత పది రోజులుగా మౌనంగా ఉంటూ, ఎవ్వరితో సరిగా మాట్లాడకుండా అనారోగ్యంగా కనిపించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం తన తల్లి మునెమ్మతో కలిసి బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు గ్రామానికి తాయెత్తు కట్టించుకోవడానికి మోటార్‌సైకిల్‌పై వెళ్లాడు. అక్కడికి చేరుకున్న అనంతరం లెట్రిన్‌కు వెళ్లి వస్తాను అని చెప్పి తన మొబైల్ ఫోన్, మోటార్‌సైకిల్ తాళాలు తల్లికి ఇచ్చి వెళ్లిన ప్రకాష్ తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై బుచ్చినాయుడు కండ్రిగ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు బి.ఎన్. కండ్రిగ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సత్యవేడు మండలం పెద్ద ఈటిపాక పంచాయతీ పరిధిలోని రాచపాలెం గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలువలో ఒక మృతదేహం తేలియాడుతున్నట్లు గ్రామస్తులు గమనించి శ్రీ సిటీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీయగా, అది అదృశ్యమైన ప్రకాష్‌దేనని గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్డీయే కూటమి బహిరంగ సభను విజయవంతం చేయండి

### ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమం"... విజయోత్సవ సభను జయప్రదం చేద్దాం... వాడపల్లి జయచంద్ర నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడు నందు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీనియర్ టిడిపి నాయకులు వాడపల్లి జయచంద్ర నాయుడు పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలోను, రాష్ట్ర అభివృద్ధిలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తూ, రెండేండ్లు ప్రజారంజకమైన పాలన పూర్తయిన సందర్భంగా దామనేడులో "ఎన్డీయే కూటమి సంక్షేమ" భారీ బహిరంగ సభకు వేలాది సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని సీనియర్ టిడిపినేత మాజీ అధ్యక్షులు. తొట్టంబేడు వ్యవసాయ మార్కట్ కమిటీ వాడపల్లి జయచంద్రనాయుడు తెలిపారు

## శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో అప్సానాకు ఎంఏ (హిందీ) పట్టా..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 65వ స్నాతకోత్సవ వేడుకల్లో చంద్రగిరి మండలం, ముంగిలిపట్టు కొత్తపల్లికి చెందిన ఎం.జెడ్. అప్సానా ఎంఏ (హిందీ) పట్టాను అందుకుని ప్రతిభ చాటుకున్నారు. 2020--2022 బ్యాచ్‌కు చెందిన ఆమె మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (హిందీ) కోర్సును విజయవంతంగా పూర్తి చేయగా, విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో అధికారికంగా పట్టా ప్రదానం చేశారు.ఎం.కె. జమీవుల్లా కుమార్తె అయిన అప్సానా సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో ఆమె సాధించిన ఈ ఘనత యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా 'బుక్ డొనేషన్ డ్రైవ్' కార్యక్రమం

### రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా గ్రంథాలయ సేవలు ఆదర్శం: జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం

కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో, హరిత ఫౌండేషన్ సహకారంతో బుధవారం 'బుక్ డొనేషన్ డ్రైవ్' కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడే విలువైన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు వివిధ శాఖా గ్రంథాలయాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ సాందేపని వర్జె హాజరయ్యారు.

రాష్ట్రస్థాయిలో కృష్ణా జిల్లా గ్రంథాలయాల సేవలు అద్భుతం:

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని గ్రంథాలయాలతో పోల్చితే, కృష్ణా జిల్లా గ్రంథాలయాల పనితీరు అత్యుత్తమంగా ఉందని కొనియాడారు. చైర్మన్, కార్యదర్శి సిబ్బంది అంకితభావంతో పాఠకులకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అభినందించారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

రూ. 20 లక్షల విలువైన పుస్తకాల వితరణ:

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ, సుమారు రూ. 20 లక్షల విలువైన పుస్తకాలను అందించిన హరిత ఫౌండేషన్, ఎమెస్కో బుక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇతర దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పుస్తకాలు గ్రామీణ ప్రాంతాల్లోని పాఠకులకు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

నైతిక విలువలే ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి: హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ సాందేపని వర్జె మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించడంతో పాటు, ఉద్యోగ జీవితంలో



నైతిక విలువలను పాటించాలని సూచించారు. తాము ఎదిగి సమాజానికి తిరిగి సేవ చేసే స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

నిరంతర అభివృద్ధికి కృషి: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీ. రవికుమార్ మాట్లాడుతూ, గ్రంథాలయాల అభివృద్ధికి పాఠకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే, డిప్యూటీ లైబ్రేరియన్ బీరెం వెంకటరమణ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన సమ్మర్ క్యాంప్ విజయవంతమైందని, దాతలు అందించిన పుస్తకాలను త్వరలోనే శాఖా గ్రంథాలయాలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జి. రాధికా రాణి, యు. యోగేశ్వరరావు, బి. రమేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, రిఫరెన్స్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలు సృష్టించి ఇంటి కాంపౌండ్ వాల్ కూల్చివేత

### - తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని కూరగాయల షాపు కూల్చివేత.. అడ్డకుంటే చంపేస్తామని బెదిరింపులు - టీడీపీ పార్టీకి అనుకూలంగా ఉన్నారని వరి పైరుకి నీరు అడ్డగింత

### అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు-దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గం గొల్లపూడి గ్రామానికి చెందిన చిగురుపాటి వెంకటేశ్వర రావు గ్రీవెన్స్ లో అర్జీ ఇస్తూ.. " మా గ్రామంలో సర్వే నెం. 553/4లోని మా సొంత స్థలంలోని కాంపౌండ్ వాల్ కూల్చివేయబడింది. దీనిపై భవాని పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. ఆ ఫిర్యాదులో సాక్షుల వివరాలు పేర్కొనలేదని.. సదరు స్థలం సత్యవతి పేరు మీద కొనుగోలు చేయబడిందని పోలీస్ అధికారులు తెలిపారు. డాక్యుమెంట్ నంబర్ 1979 గురించి విచారించి, దాని కాపీని పంపాల్సిదిగా సంబంధిత జాయింట్ సబ్-రిజిస్ట్రార్‌ను కోరారు. కానీ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1979 నాటి పత్రాలు అగ్నిప్రమాదంలో కాలిపోయాయి. అందువల్ల 1971 నుండి 1988 మధ్య నమోదైన పత్రాలకు సంబంధించిన రికార్డులు లేవు, కాబట్టి పోలీసులకు ఎటువంటి రికార్డులూ సమర్పించబడలేదు. ఆ తర్వాత డాక్యుమెంట్ నంబర్ 6079/1979కి సంబంధించిన విషయాన్ని దినపత్రికలో ప్రచురించారు. 1971-1988 మధ్య నమోదైన పత్రాలకు సంబంధించి, ఆయా పక్షాలు వచ్చి మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు, కానీ అలా జరగలేదు. కాబట్టి చట్టపరంగా ఆ పత్రం నకిలీదిగా పరిగణించబడుతుంది. సర్వే నెం. 553/4లో ఉన్న భూమి రావురి మహాలక్ష్మికి చెందినది. చిగురుపాటి రంగారావు గారు ఆ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించారు, కానీ ఆ ప్లాట్ల వివరాలలో సదరు సర్వే నంబర్ నమోదు చేయబడలేదు." అని పేర్కొంటూ దీనిపై సమగ్రంగా విచారించి తమకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణానికి చెందిన చెల్లింకుల దేవీ కృష్ణ గ్రీవెన్స్ లో అర్జీ ఇస్తూ.. "కొవ్వూరు పట్టణంలోని అల్లూరి సీతారామరాజు సెంటర్ వద్ద ట్రాఫిక్ అంతరాయం లేకుండా చిన్న షెడ్ లో కూరగాయల వ్యాపారాన్ని చేసుకుంటూ నా కుటుంబాన్ని పోషించుకొనుచున్నాను. నా షాపునకు విద్యుత్ శాఖ వారు కరెంటు సర్వీసు కూడా ఇచ్చారు. మున్సిపల్ ఆఫీసులో పన్నులు కూడా చెల్లిస్తున్నాను. కొవ్వూరు పట్టణానికి చెందిన శ్రీ ఆలా భగవాన్, ఆయన అనుచరుడు నాయుడు శేఖర్ వచ్చి షాపును ధ్వంసం చేసి నన్ను బలవంతంగా నెట్టేశారు. చివరకు నన్ను దూషించి చంపేస్తామని బెదిరించుచున్నారు. నేను తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా పని చేస్తున్నానే కక్షతో ఇదంతా చేస్తున్నారు." దీనిపై విచారణ చేసి తమను ఆదుకోవాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామానికి చెందిన వావులూరు పెరుమాళ్ (రఘు యాదవ్) గ్రీవెన్స్ లో అర్జీ ఇస్తూ.. "మా నాన్న గారు వావులూరు సుబ్రమణ్యం గారు 1978 సంవత్సరంలో అసెంబ్లీ శాసన సభ్యునిగా పోటీచేశారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేను గ్రామ కమిటీ కార్యదర్శిగా, ప్రెసిడెంట్ గా పార్టీ కార్యక్రమాల్లో పని చేస్తున్నాను. ఇది సహించని కొందరు తమపై వ్యక్తిగత కక్షలకు పాల్పడుతున్నారు. మా వరి పైరు కావాలనే నీరు రాకుండా చేశారు. దీంతో వరి పైరు ఎండిపోయింది. నాకు ముగ్గురు కుమార్తెలు, వాళ్లకు అప్పు చేసి పెళ్ళిళ్లు చేశాను. కావున నాకు తిరుమల కొండపైన జీవనాధారం కొరకు ఒక చిన్ని అంగడిని ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరుకుంటున్నాను."అని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

## పంటల సంరక్షణకు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :



శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి వారి ఆధ్వర్యంలో చంద్రగిరి మండల పరిధిలోని నాగయ్య గారి పల్లి, రామిరెడ్డిపల్లి గ్రామాలలో గురువారం నాడు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా సమతుల ఎరువుల వినియోగం నీటి యాజమాన్యం సేంద్రియ వ్యవసాయం వంటి పద్ధతులను పాటించడం ద్వారా వ్యవసాయంలో సుస్థిరత సాధించవచ్చు అని సేద్య విభాగాధిపతి డాక్టర్ ఎస్ హేమలత రైతులకు తెలియజేశారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన పంటలను ఆశించు చీడపీడల ప్రవర్తన, ఉధృతి మారుతుంది కాబట్టి రైతులు విచక్షణారహితంగా పురుగుమందుల వాడకం తగ్గించి సమగ్ర యాజమాన్య పద్ధతులను శశాస్త్రీయంగా పాటించాలని మొక్కల విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం కె జోత్స్న పిలుపునిచ్చారు. రైతులు పర్యావరణ సమతుల్యతను పాటిస్తూ ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి పంట దిగుబడిని పెంచుకోవాలని కీటక శాస్త్ర విభాగం సహ ఆచార్యులు డాక్టర్ బి పాండురంగ సూచించారు. అలాగే నేల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి సాయిల్ సైన్స్ సహ ఆచార్యులు డాక్టర్ విద్య శ్రీ వివరించారు. అధ్యాపకులు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా రైతులతో మమేకమై వ్యవసాయ సమస్యలను అర్థం చేసుకొని వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు మరియు గ్రామ సచివాలయ వి ఏ ఏ షర్మిల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు బీసీ సంక్షేమ సంఘం సహాయం

### కృష్ణాజిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి అధ్వర్యంలో



ప్రజాభూమి పెడన

పెడన మండలంలోని కాకర్లమూడి గ్రామంలో ఇల్లు దగ్ధం ఐన విషయం తెలిసిందే, ఈ సమాచారం మేరకు ఈరోజు కృష్ణా జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జునరావు ,పెడన నియోజకవర్గ బీసీ సంక్షేమ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి కాలేపు సూరిబాబు, ఉ వివిధ హోదాలో ఉన్న బీసీ సోదరులు కుటుంబ సభ్యుల పరామర్శించి అగ్నిప్రమాదం జరిగిన తీరని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గూడవల్లి కృష్ణార్జున మాట్లాడుతూ ఏ కారణం చేత ఇల్లు పూర్తిగా ఇల్లు అగ్నికి ఆహుతి ఐ కట్టుబట్టలతో ప్రాణాలు దక్కించుకున్నారు అని ఓదార్పు తెలియజేశారు. అనంతరం బీసీ సోదరులు నిత్యవసర వస్తువులుపంపిణీ, నగదు పంపిణీ చేసారు. అనంతరం పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ని కలిసి కాకర్ల మూడి గ్రామంలో అగ్నికాహుతైన ఉయ్యూరు సుబ్బారావు ఇల్లు గురించి ప్రస్తావించగా, అన్ని విధాల ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వారికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా నాయకులు పరసా అమలేశ్వరరావు, జిల్లా కోశాధికారి పిచ్చుక ప్రసాదు జిల్లా నాయకులు షేక్ నజీర్ ,పెడన టౌన్ అధ్యక్షులు ఇనుమర్తి, శ్రీనివాసరావు టౌన్ గౌరవ అధ్యక్షులు సాంబశివరావు, మట్ట వెంకటేశ్వరరావు వేముల ప్రసాదు, బీసీ సోదరులకుఉక్కెం రాజా, కాకర్ల మూడి సర్పంచ్ పరసా కామేశ్వరరావు, పరసా శివకాంత్, లుక్కా కిరణ్ ,జోగి సుబ్బారావు పలువు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభను దిగ్విజయం చేద్దాం!

### - తెలుగుదేశం పార్టీ,శ్రీకాళహస్తి నియోజకవర్గం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసాన్ని, అరాచకాన్ని పరిచయం చేసి,వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైసిపిని చారిత్రాత్మక ప్రజా తీర్పుతో ఓడించి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి రెండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గతిని విధ్వంసం నుండి వికాసానికి తీసుకెళ్ళి, నేడు ఎన్డీయే కూటమి పక్షాలు నిర్వహిస్తున్న విజయోత్సవ సభను దిగ్విజయం చేద్దాం అని తెలుగుదేశం పార్టీ,శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద ఎన్డీయే కూటమి



పార్టీలు నిర్వహించ తలపె ట్టిన విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి ఉద్దేశించి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి బాలగు రుస్వామి శ్రీకాళహస్తి రూరల్ మండలం పరిశీల కునిగా విచ్చేసి నాయకుల తో సమావేశం నిర్వహించి, రేపటి సభ విజయవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై మండల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,నాయీ బ్రాహ్మణ సోదరులు కలిసి బాలగురుస్వామిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కూటమి పాలన అంటే అదుపు తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టిన అంకుశం అని, రెండేళ్ల కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్... అభివృద్ధి మెగా హిట్ కాగా, అన్నిటినీ మించి రెండేళ్ళలో ప్రజల నమ్మకాన్ని సంపాదించడం ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలన సాధించిన అతిపెద్ద ఘనవిజయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయకుమార్,శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు,మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్,క్లస్టర్ ఇంఛార్జిలు కంఠా రమేష్,గోపీనాథ్,పేట బాలాజీ,తిరుపతి పార్లమెంటు నాయకులు మునిరాజా యాదవ్, కృష్ణమూర్తి,కుమార్, మస్తాన్,భాస్కర్ గౌడ్,మధు,సురేష్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నగరంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కేంద్ర మంత్రివర్యులు మరియు ఇతర ప్రముఖులు 12-06-2026 తేదీన తిరుపతి నగరంలో నిర్వహించబడనున్న "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, సౌకర్యం మరియు ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడనున్నవి. ప్రజలు, ప్రయాణికులు మరియు వాహనదారులు క్రింది ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి పోలీసు శాఖకు సహకరించవలసిందిగా కోరడమైనది.

- చిత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలు.
ఒమేగా హాస్పిటల్ -- చెర్లోపల్లి -- జూపార్క్ -- గరుడ సర్కిల్ -- నంది సర్కిల్ -- లీలామహల్ -- కరకంబాడి మార్గం ద్వారా ప్రయాణించవలెను.

- మదనపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు.
పీలేరు -- రంగంపేట -- శ్రీనివాస మంగాపురం -- చెర్లోపల్లి -- జూపార్క్ -- గరుడ సర్కిల్ -- నంది సర్కిల్ -- ఫ్లైఓవర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకోవలెను.

- ఆర్టీసీ బస్టాండ్ నుండి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు.
ఫ్లైఓవర్ -- నంది సర్కిల్ -- గరుడ సర్కిల్ -- జూపార్క్ -- చెర్లోపల్లి -- ఒమేగా హాస్పిటల్ మార్గం ద్వారా ప్రయాణించవలెను.

- కడప వైపు నుండి వచ్చే వాహనాలు.
కట్టపుట్టాలమ్మ దేవాలయం -- కరకంబాడి -- మంగళం -- లీలామహల్ మార్గం ద్వారా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకోవలెను.

- నెల్లూరు, నాయుడుపేట వైపు నుండి వచ్చే వాహనాలు.
వాజ్‌పేయి జంక్షన్ -- ఓల్డ్ రేణిగుంట చెక్‌పోస్ట్ -- రమణ విలాస్ సర్కిల్ -- కట్టపుట్టాలమ్మ దేవాలయం -- కరకంబాడి -- మంగళం -- లీలామహల్ -- ఆర్టీసీ బస్టాండ్ మార్గం ద్వారా ప్రయాణించవలెను.

- చెన్నై, పుత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలు.
గాజులమండ్యం సర్కిల్ -- ఓల్డ్ రేణిగుంట చెక్‌పోస్ట్ -- నారాయణాద్రి హాస్పిటల్ -- బ్లిస్ సర్కిల్ మార్గం ద్వారా తిరుపతి నగరంలోకి ప్రవేశించవలెను.

- ప్రజలకు విజ్ఞప్తి
వాహనదారులు ముందస్తుగా తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకొని సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి.
ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ప్రజల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఈ ట్రాఫిక్ మళ్లింపులకు సహకరించి కార్యక్రమం విజయవంతానికి తోడ్పడాలి. అత్యవసర సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు మరియు ఇతర అత్యవసర సేవల వాహనాలకు పై ట్రాఫిక్ మళ్లింపులు వర్తించవు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హోం మంత్రి అనిత, జిల్లా ఇంచార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి ముందస్తు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్

## పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుపతి జిల్లా దామినేడు లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం హోం మంత్రి అనిత, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు అనగానీ సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు, శాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ విధులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లు ను పకడ్బందీగా చేయాలని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

# రెండేళ్ల సంక్షేమ - అభివృద్ధి పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయండి

## - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తిటౌన్



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద రేపు 12వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో ఈ ప్రతిష్టాత్మక సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మరియు కూటమి అగ్రనేతలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలను చాటిచెప్పే ఈ మహాసభకు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు మరింత బలపడేలా ఈ విజయోత్సవ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వేదిక: దామినేడు, తిరుపతి సమీపంలో "రెండేళ్ల సంక్షేమ - అభివృద్ధి పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ మహాసభను శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి" అని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్

## తిరుమల శ్రీవారిని గురువారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల



ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం సంప్రదాయ ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ కి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, వీజీవోలు సురేంద్ర, గిరిధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు మేము వ్యతిరేకం కాదు..

**-80 అడుగులు కాదు.. 50-60 అడుగులకే పరిమితం చేయండి**
**-నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని కమిషనర్‌కు బాధితుల వినతి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఆబాద్ పేట ప్రాంతంలోని ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ప్రభావిత కుటుంబాలు గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశాయి. పట్టణ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే రోడ్డు విస్తరణ కారణంగా నిరాశ్రయులయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుల వివరాల ప్రకారం, మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల సుమారు 80 కుటుంబాలు





ప్రభావితమవుతున్నాయని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనని, తమకు ఉన్న ఒక్కటే ఇల్లు లేదా వ్యాపార స్థలం కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రహదారిని 80 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని, దీనివల్ల అనేక ఇళ్లు, దుకాణాలు పూర్తిగా తొలగించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అయితే పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే రోడ్డును సైతం 100 అడుగుల నుంచి 70 అడుగులకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం ప్రతిపాదించిన రోడ్డును 50 నుంచి 60 అడుగుల వెడల్పుతో నిర్మిస్తే అభివృద్ధితో పాటు ప్రజల ఇబ్బందులు కూడా తగ్గుతాయని సూచించారు. ఈ నిర్ణయం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన ఊరట లభిస్తుందన్నారు. రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే భవనాలు, దుకాణాలు కోల్పోయే వారికి ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సరైన పరిహారం లేకుండా నిర్మాణాలను తొలగిస్తే అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. అభివృద్ధి పనులు అవసరమే అయినప్పటికీ, వాటి పేరుతో ప్రజలను నిరాశ్రయులను చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజల జీవనోపాధి, నివాస భద్రతకు భంగం కలగకుండా మానవతా దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

# విరాళాల కోసం కార్మిక సంఘాల వేధింపులు తగదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కొన్ని కార్మిక యూనియన్లు కేవలం తమ కృషివల్లే అంగన్వాడీల సమస్యల పరిష్కారం సాధ్యమని ప్రచారం చేసుకుంటూ విరాళాలు ఇవ్వాలని వేధింపులకు గురిచేయడం తగదని తెలుగు నాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంటు అధ్యక్షురాలు జి.లావణ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్, అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, టి.ఎన్.టి.యూ.సి. సభ్యులు ఆంజనేయులు, అసెంబ్లీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, కష్టాన్ని దొంగతనం చేసేందుకు ఇతరుల కృషికి తామే కారణమని చెప్పుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. సంఘాలు చేసే వాదనలను నమ్మవద్దని, ఏ సంఘానికి ఎటువంటి డబ్బు చెల్లించవద్దని కోరారు. పదోన్నతులు, నియామకాల హామీలతో అంగన్వాడి సిబ్బంది నుండి ఎన్నో యూనియన్లు లక్షలు రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ సంఘటపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా ఉన్న సమస్యను తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే ఏ రాష్ట్రంలో కూడా మినీ వర్కర్లను అప్డేట్ చేయలేదని, కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, అంగన్వాడీల గురించి గతంలోనూ ప్రస్తుతం ఆలోచించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనన్నారు. భారత ప్రభుత్వంలోని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2021- 22 నుంచి 25 - 26 ఆర్థిక సంవత్సరాల మధ్య ప్రతి ఏటా 40000 చొప్పున మొత్తం రెండు లక్షల అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఆయా కేంద్రాలకు శుద్ధ నీటి వ్యవస్థలు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు, విద్యా సంబంధిత పరికరాలు, మొబైల్ ఫోన్లు సమకూర్చడంతో పాటు వైఫై సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. నూతన భవనాల నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 7వేల మినీ అంగన్వాడీ కేంద్రాలలో ఐదువేల కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఇకపోతే పదవ తరగతి ఉత్తీర్ణులైన అర్హులైన అంగన్వాడీ సహాయకులు అందరికీ అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లుగా పదోన్నతి కల్పించి వారి గౌరవ వేతనం నెలకు రూ.11,500 కు పెంచినట్లు పేర్కొన్నారు. అయితే అంగన్వాడీ కార్యకర్తల సంఘాల పదోన్నతి పొందిన వారి నుంచి విరాళం పేరుతో ఒక్కొక్కరి నుండి రూ.5000 నుంచి రూ.15 వేల వరకు భారీ మొత్తాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ విషయంపై దృష్టి సాధించిన యంత్రాంగం విచారణ సాగించాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీవారి భక్తసేవకు వచ్చే వైద్య నిపుణుల వసతి సౌకర్యాలపై జేఈవో డా. ఎ. శరత్ ఆకస్మిక పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



శ్రీవారి భక్తులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రానున్న "శ్రీవారి వైద్య సేవ" నిపుణుల కోసం కేటాయించిన అతిథి గృహాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. గురువారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన వసతి కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన తొలి విడత వైద్య నిపుణులు తిరుమలకు చేరుకోనున్న నేపథ్యంలో వశిష్ఠ అతిథి గృహం, ఆయుర్వేద కళాశాల అతిథి గృహం, స్విమ్స్ అతిథి గృహాల్లో అన్ని అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య నిపుణులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సేవలందించేందుకు వసతి గృహాల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని జేఈవో ఆదేశించారు. శ్రీవారి సేవలో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే వైద్య నిపుణులకు ఉత్తమ వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారు భక్తులకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో టీటీడీ ఎస్ఈలు శ్రీ మనోహరం, వేంకటేశ్వర్లు, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, బర్డ్ సూపరింటెండెంట్ శ్రీ వెంకట రెడ్డి, టీటీడీ మరియు స్విమ్స్ అధికారులు పాల్గొన్నారు. :::

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాటంరెడ్డి పవిత్ర రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని ఇలగనూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రమణ్యం యాదవ్ కుమార్తె సరిత ఇటీవల వివాహం జరిగిన సందర్భంగా, నేడు వారి నివాసానికి వెళ్లిన శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల అధ్యక్షులు కోగీల సుబ్రమణ్యం,సుబ్రమణ్యం నాయుడు,నరసింహులు నాయుడు,విజయ్ నాయుడు, హరి నాయుడు,బత్తయ యాదవ్, ఎల్లయ్య,వెంకటయ్య,మణి,మస్తానయ్య,గంగయ్య, గోపి,నాగరాజు,దీపక్ రెడ్డి, ముకుందం, కుమారస్వామి, మనోజ్,సాయిరాం,అక్షయ్, మరియు ఇలగనూరు యూత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లపల్లి సచివాలయంలో "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం

## 20 రెవెన్యూ అర్జీల స్వీకరణ





ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని పార్లపల్లి గ్రామ సచివాలయంలో గురువారం డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు రెవిన్యూ ఇన్స్పెక్టర్ నలయ్య, ఆధ్వర్యంలో ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుంచి మొత్తం 20 వివిధ రకాల రెవెన్యూ అర్జీలు స్వీకరించారు. వీటిలో పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, మ్యూటేషన్లు, పొజిషన్ ఆఫ్ టైటిల్ ఇంటి పట్టాల మంజూరు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. అధికారులు అర్జీలను పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రీ-సర్వే మండల సర్వేయర్ రాజ్‌కుమార్, వీఆర్వో నాగార్జున, సర్వేయర్ రాజు, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొని ప్రజల సమస్యలను విన్నారు. అలాగే గ్రామ టీడీపీ నాయకుడు దామోదర్, గ్రామ పెద్దలు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# మన ఊరు మన జెండా, ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం మల్లవరం గ్రామంలో మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా గురువారం,రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, అనంతరం, బిజెపి నాయకులు కార్యకర్తల నడుమ, బిజెపిజెండాను,ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి. రేణిగుంట మండల ఉపాధ్యక్షులు రాజారాయల్. మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం. ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆనంద్. పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్. వేణుగోపాల్. ఏర్పేడు మండల అధ్యక్షుడు నరేష్. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రూ. 110 కోట్లతో అభివృద్ధి పనులు



ప్రజాభూమిప్రతినిధి – నూజివీడు

నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో సుమారు 110 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణకుమారి తెలిపారు. నూజివీడులో ఈఈ కృష్ణకుమారి మాట్లాడుతూ 14.75 కిలోమీటర్ల మేర రోడ్డు 7.99 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. నాబార్డ్ నిధులతో చాట్రాయి మండలంలోని జనార్ధన వరం, తుమ్మగూడెం గ్రామాలను అనుసంధానం చేస్తూ 12.69 కిలోమీటర్ల మేర రోడ్డు, 9.3 కిలోమీ టర్ల మేర మరో 13 ప్రాంతాలలో 24 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మాణంకొనసాగుతోందన్నారు. ముసునూరు మండలంలోని సూరేపల్లి, గొల్లగూడెం, అక్కిరెడ్డిగూడెం గ్రామాలలో సిమెంటు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి అన్నారు. పీఎంజేఎస్ వై పథకంలో 4.4 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదనలో ఆమోదం పొందగానే ఆయా ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగిస్తామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2024 నుండి 2026 జూన్ మాసంతానికి 495 పనులను 73 కోట్ల రూపాయలతో ప్రారంభించి ఎప్పటికే 230 పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల అవసరార్థం గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి కొన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం, అధికారులు ప్రతిపాదనలను ఆమోదించి, నిధులు మంజూరు చేయగానే కొత్త పనుల నిర్మాణాలను కొనసాగిస్తామని వివరించారు.

## బిసి సంఘాల ప్రతినిధుల నుండి వినతులను స్వీకరించిన కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

### ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వితో కలిసి అధికారులతో సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా




రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లపై అధ్యయనం కోసం సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ ఏలూరు జిల్లాలో గురువారం పర్యటించింది. విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని కమిషన్ గురువారం జిల్లాకు విచ్చేసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కు చెందిన స్థానిక సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫామిలీ సర్వే) సమగ్రంగా నిర్వహించి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని కమిషన్ చైర్మన్ సూచించారు. వెనుకబడినవర్గాల రిజర్వేషన్ అమలుకు ఈ సమాచారం ఎంతో కీలకమన్నారు. పంచాయతీరాజ్, మునిసిపల్ పారిపాలన పరిధిలో బిసి కులాలకు సంబంధించి సేకరించిన డేటా మ్యాపింగ్ పక్కాగా జరగాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభ నిర్వహించాలన్నారు. తొలుత బిసి డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బిసి సంక్షేమ వర్గాల నాయకులు, ప్రతినిధుల నుండి బిసి రిజర్వేషన్లపై అర్జీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, రాజ్యసభ సభ్యులు, పాకా సత్యనారాయణ, రాష్ట్ర వడ్డీల సంఘం చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, స్థానిక బిసి సంఘాల నేతల నుండి పలు అంశాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన సూచనలు వినడంతోపాటూ నమోదు చేసుకున్నారు. ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలను జారీ చేస్తూ, సెన్సస్ ప్రక్రియలో బిసి కులాలకు సంబంధించి సమాచారాన్ని పరిశీలించుకోవాలన్నారు. గత ఎన్నికలల్లో బిసి కులాల నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధుల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పి సీఈఓ, మునిసిపల్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫామిలీ సర్వే) లో 97. 32 శాతం పూర్తిచేశామని, మరింత స్పష్టత కోసం కొన్ని కుటుంబాల వివరాలను రీ సర్వే చేస్తున్నామని, త్వరలో పూర్తిచేస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసి లు కూడా 50 రిజర్వేషన్ అన్ని రంగాలలో కల్పించాలని ఏ పి బిసి కులాల జెఏసి ప్రతినిధులు కమిషన్ ను కోరారు. బిసి గ్రూప్ లో ఉన్న గౌడ కులానికి స్థానిక సంస్థలలో సబ్ కొత్త కల్పించాలని, లేదా బిసి బి లోపల జనాభా ప్రాతిపదికన రొటేషన్ స్పష్టంగా అమలు చేయాలనీ ఏలూరు నగర గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు కమిషన్ ని కోరారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్దేశించిన "ట్రిపుల్ టెస్ట్" ప్రక్రియ కేవలం ఒక విధాన పరమైన ప్రక్రియగా కాకుండా, బీసీల సామాజిక న్యాయం మరియు రాజకీయ సాధికారతను బలోపేతం చేసే సాధనంగా ఉపయోగపడాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అభిప్రాయపడ్డారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు బీసీలకు వారి జనాభా శాతానికి అనుగుణంగా స్థానిక సంస్థలలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కమిషన్ ని కోరారు. జనాభా ప్రాతిపదికన బిసి లకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా చూడాలన్నారు. పోటీ చేయడానికి అవకాశం లేని చోట మండల పరిషత్,జడ్పి,మున్సిపాలిటీ ల్లో కో ఆప్షన్ సభ్యులుగా విశ్వ బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని, విశ్వబ్రాహ్మణులను బిసి బి నుండి బిసి ఏ కి మార్చాలని విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు కమిషన్ ను కోరారు. విద్యా, ఉద్యోగ రంగాలలో అమలవుతున్న పద్దతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసి వర్గీకరణ విధానం బిసి ఏ నుండి ఈ వరకు అమలు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు కమిషన్ ని కోరారు. బిసి జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు, బిసి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ప్రతినిధులు కమిషన్ ని అభ్యర్ధించారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు తగు సిఫారసులు చేయాలనీ, అదేవిధంగా ప్రస్తుతం రజక జనాభా దామాషా ప్రకారం ప్రస్తుత స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ విధానంలో బిసి కోటా పెంచి అందులో రజకులకు ప్రత్యేక రిజెర్వేషన్ లు కల్పించాలని ఉభయ గోదావరి జిల్లా రజక సంఘం ప్రతినిధులు కమిషన్ ని కోరారు. అదేవిధంగా కొంతమంది బిసి సంఘాల ప్రతినిధులు బిసి డి లో ఉన్న కొన్ని వర్గాలను బిసి ఏ జాబితాలోకి మార్చాలని కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషన్ కార్యదర్శి చంద్రశేఖర రాజు, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, ప్రభృతులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు అండగా ఉంటాను

### ఏఎంసీ మాజీ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాత్రికేయులు తన నిత్యజీవితంలో కలిసిమెలిసి ఉండే వారిలో ఒకరని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మెన్, ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయనను పాలకొల్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఇటీవల ఏపీ ఆక్వా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా గాంధీ భగవాన్ రాజు ఎన్నికైన సందర్భంగా గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్ రాజు మాట్లాడారు. రాబోయే కాలంలో అన్ని విధాల పాత్రికేయులకు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉంటానని, పాత్రికేయులంతా మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో తాను అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విన్నకోట వెంకటరమణ, ఎం ఎన్ వి సాంబశివరావు,కోశాది కారి తోటరాంబాబు,ఐజేయూ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, పి టి వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల భాగ స్వామ్యం తో గ్రామ భద్రతకు బలోపేతం



ప్రజాభూమి ప్రతినిధి. చాట్రాయి

చాట్రాయి మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలో గురువారం10 సీసీ కెమెరాల వాటి యొక్క విలువ 65,000 ఖరీదు చేసే వాటిని ఏర్పాటు చేసిన నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ ఐ. వి. నాగేంద్ర కుమార్ చాట్రాయి ఎస్ఐ డి. రామకృష్ణ . ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ప్రజల భాగస్వామ్యం తో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలన్న లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలకు చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామ ప్రజలు విశేష స్పందన చూపారని అన్నారు. గ్రామ భద్రతను దృష్టి లో ఉంచుకుని తుమ్మగూడెం గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు ?65,000 విలువైన 10 సీసీ కెమెరాలను కొనుగోలు చేసి, వాటిని నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ ఐ.వి. నాగేంద్ర కుమార్ , ఎస్ఐ డి . రామకృష్ణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక తను వినియోగించు కోవడం ద్వారా నేరాల నివారణ, నిందితుల గుర్తింపు, ప్రజల భద్రత మరింత సమర్ధ వంతంగా సాధ్యమవు తుందని వివరించారు గ్రామసభలు, పల్లెనిద్ర కార్యక్రమాల ద్వారా పోలీసులు ప్రజలకు చేరువవుతూ, ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో గాయ పడిన వారికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చే వ్యక్తులను ప్రభుత్వం గుడ్ సమారిటన్ పథకం ద్వారా ప్రోత్సహిస్తోందని, ప్రమాద బాధితులకు ప్రధానమంత్రి రహత్ పథకం కింద రూ. 1.50 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చాట్రాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తుమ్మగూడెం గ్రామ ప్రజలు చూపిన చొరవ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలు స్తుందని, పోలీసు ప్రజల సమన్వయంతో గ్రామాల్లో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవు తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బయోచార్ భూసారాన్ని పెంపొందిస్తుంది



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు మండలం కొండపర్వ గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ రైతులకు బయోచార్ ఎరువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట అవశేషాలు కలప మరియు ఇతర జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ పరిస్థితుల్లో తయారు చేసే బయోచార్ భూసారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.బయోచార్ వినియోగం ద్వారా నేలలో గాలి ప్రసరణ, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడటంతో పాటు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు వృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. అలాగే జీవామృతం, కంపోస్ట్ లేదా పశువులు ఎరువులతో కలిపి ఉపయోగించి నప్పుడు పోషకాలను ఎక్కువకాలం నిల్వ ఉంచి పంటల ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. బయోచార్ వాడకం వల్ల వేర్ల అభివృద్ధి, పోషకాలు వినియోగ సామర్థ్యం, కరువు పరిస్థితులను తట్టుకునే శక్తి పెరిగి, వరి, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు మరియు పండ్ల తోటలలో దీర్ఘకాలిక భూసారాన్నిపెంపొందించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్చార్జి ఎన్ఎఫ్ఏ సి. హెచ్. పద్మనాభం, గ్రామ రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుగాలులకు విరిగిపడిన చెట్లు, రహదారి పునరుద్ధరణ చేసిన పోలీసుల సేవా తత్పరత

ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం



మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం రాత్రి సంభవించిన పెనుగాలుల బీభత్సం, కురిసిన భారీ వర్షం, ఈదురు గాలుల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. ఈదురుగాలుల ప్రభావానికి పలుచోట్ల రహదారుల ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడటంతో రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న బుట్టాయిగూడెం ఎస్సై పి. చెన్నారావు తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. గురువారం చెట్లు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించి, జేసీబీ సాయంతో రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న వృక్షాలను, కొమ్మలను స్వయంగా దగ్గరుండి తొలగించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ను పునరుద్ధరించారు. అదేవిధంగా బూసరాజుపల్లి సత్య సాయిబాబా వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న వంతెనపై వర్షపు నీరు చేరి ఇబ్బందిగా ఉండడంతో, పోలీసులు వంతెనపై నిలిచిన నీరు సులభంగా కిందకు వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి నీటిని మళ్లించారు. వెంటనే స్పందించి రోడ్డును క్లియర్ చేసిన బుట్టాయిగూడెం ఎస్సై చెన్నారావును, వారి సిబ్బందిని స్థానిక ప్రజలు, వాహనదారులు స్థానిక పోలీసుల సేవా తత్పరతను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యోగాంధ్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన 4. 15 లక్షల మంది నమోదు కార్యక్రమాన్ని రెండు రోజుల్లోగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం యోగాంధ్ర-2026 కార్యక్రమంపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిషాత్మకంగా నిర్వహిస్తున్నదని, రాష్ట్ర స్థాయిలో 1.5 కోట్ల మందిని యోగాంధ్ర లో యోగాంధ్ర కార్యక్రమంలో 4. 15 లక్షల మందిని నమోదు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని, కానీ జిల్లాలో కేవలం 23 వేల 629 మంది మాత్రమే నమోదు కావడంపై జేసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఆర్డిఏ , డ్వామా, మెప్మా, స్వర్ణ గ్రామ, వార్డ్ సచివాల యాలు, తదితర శాఖల అధికారులు యోగాంధ్ర లో సచివాలయ స్థాయి నుండి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకో వాల న్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో అధికారులు, సిబ్బంది అందరూ యోగాంధ్ర యాప్లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాల న్నారు. జిలాల్లోని 605 స్వర్ణ గ్రామ, వార్డ్ సచివాలయాల పరిధిలో యోగాంధ్ర పోటీలు నిర్వహించాల్సి ఉండగా, 555 మాత్రమే నిర్వ హించారని, మిగిలిన సచివాలయంలో వెంటనే నిర్వహించాలన్నారు. పోటీల నిర్వహణలో వెనుకబడిన మండలాలు వెంటనే పోటీలు నిర్వహించాలన్నారు. సచివాలయ స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించే వేదికల వివరాలను యాప్ లో నమోదు చేయాలనీ, మాస్టర్ ట్రైనీల ద్వారా శిక్షణ పొందిన ట్రైనీలతో సచివాలయ స్థాయి లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించి, వివరాలు, ఫోటోలు యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, డిపిఓ మల్లికార్జునరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులైనా లభించని చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ

ప్రజాభూమి ప్రతినిధి – తుని



తుని మండలం దొండవాక పంచాయితీ పరిధిలోని సీహెచ్ అగ్రహారంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ నాలుగు రోజులైనా లభించకపోవడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పోలీస్ యంత్రాంగం సర్వశక్తులూ ఒడ్డి, కొండ ప్రాంతాలను అనువణువూ గాలిస్తున్నప్పటికీ చిన్నారి జాడ దొరకడం లేదు. ఈ నేపథ్యంలో, తీవ్ర ఆవేదనలో ఉన్న జ్ఞానేశ్వరి తల్లిదండ్రులను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య ఘటనా స్థలానికి చేరుకుని పరామర్శించారు. వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, పాప క్షేమంగా తిరిగి వస్తుందని భరోసా ఇచ్చారు. చిన్నారి అదృశ్యమైన కొద్ది గంటల్లోనే సమాచారం అందుకున్న యనమల దివ్య వెంటనే స్పందించి, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు, స్థానిక పోలీసులతో కలిసి పరిసర ప్రాంతాలను జల్లెడ పడుతున్నాయి. పెద్దాపురం డీఎస్పీ పర్యవేక్షణలో, రూరల్ సీఐ చెన్నకేశవ రావు ఆధ్వర్యంలో కొండ ప్రాంతాలలో ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. పాప ఆచూకీ కోసం ఎమ్మెల్యే నిరంతరం పోలీస్ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ గాలింపు చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సీహెచ్ అగ్రహారం చేరుకున్న యనమల దివ్య, జ్ఞానేశ్వరి తల్లిదండ్రులను ఓదార్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారి ఏ సమయంలో అదృశ్యమైంది, చివరిసారిగా ఏ మార్గంలో వెళ్ళింది తదితర కీలక అంశాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, పాప చివరిగా సంచరించినట్లు భావిస్తు న్న ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న గాలింపు చర్యలు, సెర్చ్ ఆపరేషన్ పురోగతిని డీఎస్పీ, సీఐలు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం యనమల దివ్య మీడియాతో మాట్లాడు తూ... చిన్నారి జ్ఞానేశ్వరి క్షేమంగా తిరిగి అమ్మ ఒడికి చేరాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. బాలిక మిస్సింగ్ కేసుపై పోలీసులు అన్ని కోణాల్లోనూ సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారని స్పష్టం చేశారు. పాప ఆచూకీ లభించేంత వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ నిరంతరాయంగా కొనసాగుతుందని, తల్లిదండ్రులు ఎవరూ అధైర్యపడొద్దని ఆమె భరోసా ఇచ్చారు.

## తోటి ఉద్యోగి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం

ప్రజాభూమి – బుట్టాయగూడెం




అనారోగ్యంతో బాధపడుతున్న తోటి ఉద్యోగి వైద్య చికిత్స నిమిత్తం పలు శాఖలలో పనిచేస్తున్న తోటి ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సున్నం శ్రీరాములు దొర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దొర మామిడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కుమ్మరి కన్నప్పరాజు ప్రేగు సంబంధిత ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ, కొంతకాలంగా జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కన్నపురాజు మెరుగైన వైద్యం కోసం ఇటీవల రాజమండ్రి శ్రీ గంగ ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు లేకపోవడంతో చికిత్స కోసం కన్నప రాజు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఖర్చుతో కూడిన చికిత్స కావడంతో కుటుంబ సభ్యులు పలు సోషల్ మీడియా గ్రూపుల్లో సహాయం చేయమని అభ్యర్థించినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సున్నం శ్రీరాములు దొర, గ్రూప్ సభ్యులు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఏ.ఎస్.పి, రెవెన్యూ డిపార్ట్మెంట్, సచివాలయం స్టాఫ్ కలిసి 45,400/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. వీరితోపాటు జీలుగుమిల్లి మండలం, పాములవారిగూడెం ఎంప్లాయిస్ రూ. 5,000 లను హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ ద్వారా అందించినట్లుచెప్పారు. మొత్తంరూ. 50,400 ను కన్నపరాజు కుటుంబ సభ్యులకు గురువారం రాజమండ్రిలో అందజేసినట్లు తెలిపారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యగులకు నాలుగు నెలలుగా వేతనాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, సరైన ఆరోగ్య భద్రత లేక ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని శ్రీరాముల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగికి రూ. 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెట్టి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు కూరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 12, జూన్ 2026

## ఓటర్ జాబితా నిర్ధారణకు రాజకీయ నేతలు సహకరించాలి





ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు గురువారం ఓరియంటేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ, కొత్తగా ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులను ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. ఎన్నికల జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. మీ మీ పరిధిలోని ఓటర్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి ఓటర్లుగా నమోదు చేసేందుకు కృషి చేయాలన్నారు. మరణించిన లేదా శాశ్వతంగా వేరొక ప్రాంతానికి తరలి వెళ్లిన వారి ఓటు వివరాలను నిబంధనల ప్రకారం తొలగించటం జరుగుతుందన్నారు. బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి స్వచ్ఛమైన ఓటర్ జాబితా తయారు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ఎస్ ఐ ఆర్) అనే ప్రత్యేక సవరణ కార్యక్రమం జాతీయస్థాయిలో కొనసాగుతోందన్నారు. అందులో భాగంగానే నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో, నూజివీడు నియోజకవర్గం స్థాయిలో సవరణలు కొనసాగుతాయి అన్నారు. తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువతను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించి నిర్దేశించిన దరఖాస్తు ఫారాలను నిర్ణీత గడువులో సమర్పించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసే మార్గదర్శకాలను, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఓటర్ జాబితా కచ్చితంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సహకరించాలన్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా మణికంఠ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా రామచంద్రాపురానికి చెందిన రాయుడు మణికంఠ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యువమోర్చా అధ్యక్షుడు గాణాల కల్యాణ్ ,జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ , పార్టీ పెద్దల ఆమోదంతో నాయకత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా పెద్దలకు, నియోజకవర్గ నాయకులకు మణికంఠ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో యువతను పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షించేలా, వారి సమస్యల పరిష్కారానికి ఒక వారధిలా పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలను యువతలోకి బలంగా తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మణికంఠ నియామకం పట్ల స్థానిక బిజెపి శ్రేణులు, యువత , వ్యాపార ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తునిలో 'మాయలేడి' ఘరానా మోసం: నమ్మించి రూ. 10 నుంచి 15 లక్షలతో జంప్!



ప్రజాభూమి ప్రతినిధి - తుని

ఆమె చెప్పిన మాయమాటలను చుట్టుపక్కల వారు నిజమని నమ్మారు. తీరా నమ్మి డబ్బులు చేతిలో పెడితే.. సుమారు రూ. 10 నుంచి15 లక్షల సొమ్ముతో రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. తుని కొబ్బరితోట ప్రాంతంలో వెలుగుచూసిన ఈ ఘరానా మోసం స్థానికంగా కలకలం రేపుతోంది.

**నమ్మకం ముసుగులో.. నట్టేట ముంచింది ఇలా:** మాయమాటలతో సాన్నిహిత్యం: స్థానికంగా ఉంటున్న పి.డి. రమాదేవి అనే మహిళ.. తన మాటకారితనంతో చుట్టుపక్కల వారితో ఎంతో సన్నిహి తంగా ఉంటూ అందరినమ్మకాన్ని చూరగొంది. ఎవరికీ అన్యాయం జరగనివ్వనంటూ నమ్మబలికింది.

**చీటీల మాయాజాలం:** పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం ప్రారంభించి, మొదటి రెండు, మూడు పాటల్లోనే తానే స్వయంగా పాడుకుని సొమ్ము మొత్తాన్ని చేజిక్కించుకుంది.

**ఉద్యోగాలు, పెన్షన్ల ఎర:** ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ. 1 లక్ష, ప్రభుత్వ పెన్షన్లు మంజూరు చేయిస్తానని రూ. 50 వేలు వసూలు చేసింది. అత్యవసరాలంటూ పలువురి వద్ద అప్పులు కూడా తీసుకుంది.

**రాత్రికి రాత్రే ఖాళీ..:** ఇలా మొత్తం రూ. 10 నుంచి 15 లక్షల వరకు వసూలు చేసిన రమాదేవి, ఒకే రాత్రిలో కుటుంబంతో సహా ఇల్లు ఖాళీ చేసి పరారైంది. ఉదయం చూసేసరికి ఇల్లు ఖాళీగా ఉండటం, ఆమె ఫోన్ నంబర్లు స్విచ్చాఫ్ రావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. కష్టార్జితాన్ని కోల్పోయిన బాధితులంతా ఇప్పుడు పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

# సర్కారు స్థలాల్లో దర్జాగా పక్కా కట్టడాలు ఆపేదెవరు!

- పంట కాలువలు ప్రధాన రహదారులు వెంబడి పక్కా కట్టడాలు
- పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్న హోటళ్లు పాన్ షాపులు, మాసం దుకాణాలు
- నేతల ప్రోత్సాహం అధికారులు ఉదాసీనతకు రైతులు ఆవేదన
- నిత్యం ట్రాఫిక్ సమస్యలతో రహదారి సోధకులు పాట్లు
- ట్రైలాండ్ రైతులకు సకాలంలో అందని సాగునీరు



ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జా చేయడమే కాకుండా పక్కా కట్టడాలను సైతం కడుతూ మునుపెన్నడూలేని విధంగా అధికారుల హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా ప్రధాన రహదారులు, పంట కాలవలు వెంబడి పక్క కట్టడాలు కట్టి రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు మండల ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నారు. ముఖ్యంగా కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో ఇటీవల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంజరం పంట కాలువలో కాంక్రీట్ పిల్లర్లు వేసి యానాం -ద్రాక్షారమం ప్రధాన రహదారికి ఆనుకుని పక్కా కట్టడాన్ని నిర్మాణం చేపట్టి శరవేగంగా కొనసాగిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలకు దారితీసింది. సర్కారు స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు డేగ కన్ను వేసి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయటం కాజులూరు మండలంలో పరిపాటయింది. ఇలా గతంలో నుండి చాలా చోట్ల కొనసాగుతున్నప్పటికీ తాజాగా కుయ్యేరులో పబ్లిక్గా దర్జాగా చేపట్టిన ఈనిర్మాణంపై నేతల ప్రోత్సాహం మెండుగా ఉందని రైతులు, ప్రజలు ఆరోపణలతో పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికే ఈ కాలువపై ప్రధానంగా వేగాయమ్మపేట, ఎర్రపోతవరం, బాలాంతరం, కుయ్యేరు గ్రామాల్లో ప్రధాన రహదారి వెంబడి పుట్టగొడుగుల్లా వివిధ రకాల షాపులు వెలిశాయి. ముఖ్యంగా ఈ ఆక్రమణలు కారణంగా ఇంజరం కెనాల్ వెంబడి రైతులకు సాగునీరుకు తరచూ ఇబ్బంది ఏర్పడుతుంది. ఆయా ప్రాంతాల్లో ముంపుకు ముందు సాగునీరుకు శివారు ప్రాంతాలు కావడంతో రైతులు పాట్లు వర్ణనాతీతం. ఉప్పుమిల్లి, దుగ్గుదుర్రు , కుయ్యేరు, గ్రామాలకు చెందిన రైతులు మూడు గ్రామాల పరిధిలో సుమారు 1000 ఎకరాల సాగుకు ప్రధాన ఆధారం 'యర్రపోతవరం నుంచి గొప్పిరేవు' వరకు ఉన్న ఈ పంటకాలువ వెంబడి గత 15 సంవత్సరాలుగా ఈ కాలువ గట్టుపై పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. కాలువ గట్టు వెంబడి హోటళ్లు, వైన్స్, పాన్ షాపులు, మాంసం దుకాణాలు. పశువుల పాకలు, సెలూన్ షాపులు, ఇతర అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో ఆయా చోట్ల వీటి నుండి వ్యర్థాలను నేరుగా పంట కాలువలోకి వదలడం వల్ల కాలువ వివిధరకాల పూడికతో నిండిపోతోంది. కాలువ పూడికతీత పనులు చేపట్టినప్పుడు, ఈ వ్యర్థాలలో గాజు సీసాలు, డ్రింక్ సీసాలు, మద్యం సీసాలు వంటివివేయడంతో పగిలి రైతులుకు, కూలీలుకు కాళ్లు. చేతులు తెగి రక్తాలు కారిపోయి గాయాలు పాలైన సందర్భాలు ఎన్నో సందర్భాలు కోకొల్లలు. అంతేకాకుండా, ఈ చెత్త కారణంగా తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలుష్య ప్రభావంతో పంట నీరు కలుషితమై, పంటల నాణ్యత తగ్గడమే కాకుండా, పశువుల ఆరోగ్యానికి కూడా ముప్పు వాటిల్లుతోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, గ్రామాల్లోని చెత్తాచెదారాన్ని కాలువ గట్లపైనే వేస్తూ, వాటిని సైతం డంప్యార్డులుగా మారుస్తున్నారు. దీనివల్ల కాలువలు పూర్తిగా కలుషితమై, రైతులు, స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను, నేతలను ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యలపై స్థానిక అధికారులకు, నాయకులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రస్తుతం కుయ్యేరులో తాజాగా చేపట్టిన నిర్మాణాన్ని నిలిపివేసేందుకు నీటి సంఘం డిస్ట్రిబ్యూటర్స్ కమిటీ చైర్మన్ లకం కృష్ణ చైతన్య, పిడబ్ల్యుడి అధికారులు ప్రయత్నాలు చేసినప్పటికీ గతంలో వెలిసిన కట్టడాలు తీయిస్తే మేము నిలిపివేస్తామని ఎదురు ప్రశ్నలు వారి హెచ్చరికను సైతం ఖాతరు చేయకపోవడం పట్ల ఇక్కడ నిర్మాణానికి పూనుకున్న వ్యక్తికి నేతల ప్రోత్సాహం, ఏపాటి అండదండలు ఉన్నాయో అర్థమవుతుంది.









## ప్రశాంతంగా ముగిసిన చిన్నారుల సమ్మర్ క్యాంపు




ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 45 రోజులుగా నిర్వహించిన చిన్నారుల సమ్మర్ క్యాంప్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని శిక్షణ పొందిన చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. వారు నేర్చుకున్న వివిధ కళలు, క్రీడా నైపుణ్యాలను పరిశీలించి చిన్నారులను అభినందించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా రామచంద్రపురం పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు చిన్నారులకు ఉచితంగా కిక్ బాక్సింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, హ్యాండ్ వర్క్, డ్యాన్స్, చెస్ తదితర విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందించారు. క్యాంప్ ముగింపు సందర్భంగా చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి

### చిన్నారులతో సందడి చేసిన మంత్రి సుభాష్

కాలంలో గోదావరిలో ఈతకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్న చిన్నారుల ఘటనలు బాధ కలిగిస్తాయని, అలాగే పిల్లలు సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాకు బానిసలు కాకుండా ఇలాంటి ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతోనే పిల్లలను ఒకచోట చేర్చి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ అందించేందుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ఈ సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించారని తెలిపారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకున్న అంశాలను ప్రతి ఆదివారం ప్రజల ముందుంచేందుకు ప్రత్యేకంగా ఆడిటోరియంలో ప్రదర్శనలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన విధంగా ఆదివారాలను "హ్యాపీ సండే"గా మార్చే దిశగా చిన్నారులు ముందుకు వస్తుండటం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. పిల్లల సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాలు, సాంస్కృతిక ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందించేందుకు వాసంశెట్టి ఫౌండేషన్ భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు, తల్లిదండ్రులు, శిక్షకులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## కన్నాపురంలో నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు గ్రామస్తుల హర్షం

ప్రజాభూమి ప్రతినిధి - ఏటపాక

మండల పరిధిలోని కన్నాపురం గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను గుర్తించిన తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కనితి మధు మరియు లక్ష్మీపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్ కలిసి విద్యుత్ శాఖ ఏఈ కి తెలియజేసారు.దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. దీంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సవలం రమేష్, ఈర్ప చంద్రయ్య, ఇరప రమేష్, కారం నాగరాజు, ప్రసాదు, సవలం నారాయణ, శ్రీను, నాగేష్, వెంకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.




## నేడు ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఈ రోజు ఉదయం 8:30 గంటలకు రావులపాలెం డిగ్రీ కళాశాల మైదానం నుంచి రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ప్రభుత్వ విధానాలు, పరిపాలనా వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల జగ్గిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా అండ్రంగి గొల్లాలమ్మ తల్లి తీర్థం





- బారీగా తరలి వచ్చిన భక్తజనం
- మూడువ రోజు గ్రామంలో జనసాంద్రంతో సందడే సందడి
- అమ్మ వారిని సాగనంపే ఘట్టం సూసేందుకు పోటీపడ్డ భక్తులు
- గొల్లాలమ్మ తల్లిని దర్శించుకున్న ప్రముఖ పార్టీల నేతలు

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

అండ్రంగి గ్రామ ప్రజలు ఇలవేల్పుగా కొలువబడే శ్రీ శ్రీ శ్రీ గొల్లాలమ్మ తల్లి అమ్మ వారి తీర్థం వందలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు గురువారం వందలాది భక్తులనడుమ అట్టహాసంగా గొల్లాలమ్మ వారి తీర్థం జరిగింది. కాజులూరు మండలం అండ్రంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ గొల్లాలమ్మ తల్లి అమ్మ వారుని ఆ గ్రామస్థులు తమ కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా కొలుస్తారు. ఇక్కడ గొల్లాలమ్మ తల్లి అమ్మవారు గ్రామం ఎంట్రన్స్‌లో సుందరంగా తీర్చి దిద్దిన ఆలయంలో కొలువై ఉండే ప్రదేశానికి జనసంద్రంతో తీసుకెళ్లి సాగనంపారు. గ్రామంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ కోర్కెలు తీర్చే అమ్మ వారికి జాతర మహోత్సవాలు, నైవేద్యాలు పెట్టి అమ్మవారికి ఏ విధమైన లోటుపాట్లు లేకుండా గురువారం అంగరంగ వైభవంగా అత్తవారింటికి సాగనంపారు. ఈ తరహాలో జరిపే వివిధ సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారిని సంతృప్తి పరిచి బుధవారం రాత్రి గ్రామానికి చెందిన పొలిమార్లలో వేంచేసియున్న రత్తాలమ్మ, నూకాలమ్మ, రొళ్ళమ్మ, అమ్మవార్లు తోపాటు గొల్లాలమ్మ తల్లికి నవేద్యాలు చెల్లించి సాంప్రదాయపదంగా గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండ్రంగి గ్రామ ప్రజలు ఇలవేల్పు అయిన గొల్లాలమ్మవారి జాతర తీర్థ మహోత్సవాలకు గ్రామానికి చెందిన ఆడపడుచులు విచ్చేసి ఈ అమ్మవారి జాతర , తీర్థం , మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూల నుండి వందలాది భక్తులు హాజరవడమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల చెందిన పలువురు ప్రజలతో వచ్చి అమ్మవారికి తమ తమ హోదాలకు తగ్గట్టుగా మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఏదేమైనా ఇక్కడ శ్రీశ్రీశ్రీ గొల్లాలమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవాలు చుట్టుపక్కలకు గ్రామాలకు భిన్నంగా అంగరంగ వైభవంగా జరగటం ఆనాదిగా కొనసాగుతూ నేటికీ పురాతన సాంప్రదాయాలతో అమ్మవారిని గ్రామ ప్రజలు కేరింతలతో సాధనబడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఎంత తృప్తిపరిచిన అమ్మవారు మాత్రం అత్తవారింటికి వెళ్లే ముందు మారాం చేస్తూ వెనకడుగు వేసుకుంటూ వెళ్లకపోవడం కొంతసేపు జనాల మధ్య స్తంభింప చేస్తూ అమ్మవారు వెళ్ళడానికి ఇష్టపభోయే ఆఘట్టం చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. ఆ ఘట్టం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం తీర్థానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే గ్రామానికి చెందిన పెదపాటి గరువులో వేంచేసిఉన్న రత్తాలమ్మ, గ్రామంలో గల గొల్లలమ్మ ఆలయాలకు పలు పార్టీలకు చెందిన నేతలు విచ్చేసి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కూటమి ప్రభుత్వంలో కళలకు, కళాకారులకు అత్యున్నత గౌరవం

### రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



కూటమి ప్రభుత్వంలో కళలకు, కళాకారులకు అత్యున్నత గౌరవం ఇస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం లోని గౌతమీ ఘాట్ రోడ్డు నందు గల ఆహ్వానం ఫంక్షన్ హాల్‌లో శ్రీ రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర భారత్ వార్షియ యువ సేవ సంస్థ జూన్ 11 నుండి 14 వరకు నిర్వహిస్తోన్న "కళా సమ్మేళన్ - 2026" అంతర్జాతీయ సంగీత--నృత్య మహోత్సవంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మంత్రి గారు ప్రాంగణంలో ధ్వజస్తంభాన్ని మొక్కి, అనంతరం మహాగణపతి, నటరాజ స్వామి ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేళనాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మంత్రి దుర్గేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "కళా సమ్మేళన్ - 2026" అత్యంత అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. గొప్ప గొప్ప మహనీయులను, ప్రతిభావంతులను అందించిన చారిత్రక నగరమైన రాజమహేంద్రవరంలో డా. నారాయణ చేపడుతున్న ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆనందదాయకమని మంత్రి ప్రశంసించారు. శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రం కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం తమ అద్భుతమైన ప్రదర్శనలతో అలరించిన చిన్నారులను, యువ కళాకారులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించి ఆశీస్సులు అందజేశారు.